

మీరు దైవానికి అత్యంత ప్రియమైన వారు. నవరాత్రిలోని అన్ని ఆచారాలు, పూజలు ఇదే సందేశాన్ని తెలియజేస్తాయి. గురుదేవ్‌తో నవరాత్రి హోమాలు నేడు ప్రారంభమయ్యాయి. మీరు దైవిక కార్యం కోసం ఇక్కడ ఉన్నారనే స్పృహ మీకు అపారమైన శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తుంది. "నేను, నాది" అనే ఆలోచనల్లోనే మునిగిపోవడం మీ శక్తిని హరిస్తుంది.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ


www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 346 | శనివారం | 17 అక్టోబర్ 2026 | పేజీలు : 04 వెల ₹5


# ప్రత్యేక సమావేశాల్లో విశ్వ ప్రయత్నాలు



**ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు?**

**నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై కేంద్రం కసరత్తు**

**డీఎంకే సహా విపక్షాల మద్దతు కోసం ప్రయత్నాలు**

**అనుకూలంగా మారుతున్న ప్రతిపక్షాలు**

**విపక్షాల్లోని విభేదాలు బిల్లు ఆమోదానికి మార్గం సుగమం**

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజ ర్వేషన్ల అమలు, లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మరోసారి పార్లమెంట్ ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతు న్నట్లు తెలుస్తోంది.

# అణిచివేత చర్యలు అప్రకటిత ఎమర్జెన్సీనే

**సెంట్రల్ పార్కు మూసేసినా దూసుకొచ్చిన నిరసనకారులు**

**జాతీయ జెండాలతో వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు, ఆప్, వామపక్ష శ్రేణులు.. దీప్కే, నేహా బోరా సహా 150 మంది అరెస్టు**

**త్రివర్ణ పతాకం పాకిస్థాన్‌లో ఎగరేయాలా?: కేజ్రీవాల్**



04



# పెట్టుబడులకు పెన్నిది తెలంగాణ రాష్ట్రం

## రూ.8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం

**జహీరాబాద్ లో త్వరలోనే భూమి పూజ**

**4,276 మందికి ఉద్యోగావకాశాలు**

**సీఎం రేవంత్ రెడ్డి తో సంస్థ ప్రతినిధుల భేటీ, త్వరితగతిన అనుమతులివ్వాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం**

**తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్ పెట్టాలని కంపెనీ బృందానికి సూచన**

**అన్ని విధాలా సహకరిస్తామని హామీ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణను కార్ల తయారీకి అనువైన ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, హైదరాబాద్లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్ను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యాజమా న్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జహీరాబాద్లో ఏర్పాటు చేయ నున్న హ్యుందాయ్ గ్లోబల్ ఆర్ అండీడీ కేంద్రానికి సంబంధించిన పెండింగ్ అనుమతులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోధి పెవిలియన్లో హ్యుందాయ్ మో టార్ ఇండియా ఇంజినీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో నేతృ త్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమా వేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు

మిగతా 2 లో



# మూడు మాసాల్లో ముసాయిదా బిల్లు

**విద్యార్థుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం**

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు**

**న్యాయ, విద్య, హోంశాఖ, యూజీసీ భాగస్వామ్యంతో కసరత్తు**

**సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం**

**హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

02

రోహిత్ వేముల తెలంగాణ బిల్లు ప్రాథమిక ముసాయిదా ను మూడు నెలల్లోగా సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. విశ్వవిద్యాల యాలు. ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థుల హక్కులను పరిరక్షిస్తూ, కులం, సామాజిక నేపథ్యం ఆధారంగా వివక్షకు తావులేకుండా సమగ్ర చట్టాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# కిస్తీల సీఎంకి కుస్తీలతోనే సరి



03

**నెలనెలా కిస్తీ కడితేనే సీఎం పదవి రెన్యూవల్**

**సీఎం కుటుంబ సభ్యుల అక్రమ ఆస్తులపై విచారణ జరపాలి**

**సింగరేణి సోలార్ విద్యుత్ కుంభకోణాన్ని బహిరంగం చేస్తా**

**ఆంధ్రలో జలాలు... తెలంగాణలో ఎండమావులు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

సింగరేణి కుంభకోణాలను ప్రజల ముందు పెట్టడంతో దిమ్మ తిరిగి సీఎం రేవంత్ రెడ్డి యదావిధిగా దూషణలు, ఆరోపణలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు దుయ్యబట్టారు. ఉత్తరం రాస్తే విచారణ జరిపిస్తానని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి తాను సింగరేణి విదేశీ బొగ్గు కుంభకోణంపై బహిరంగ లేఖ రాస్తే ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. సింగరేణిలో రూ. వేలాది కోట్ల భారీ కుంభకోణాలు జరిగినట్లు ఆధా రాలున్నాయని చెప్పారు.



# విపక్షాలతో విద్రోహశక్తుల కుట్ర

**కాంగ్రెస్ వీ దింపుడు కళ్లెం ఆశలు**

**ప్రపంచ శక్తులు ఏకమైనా మోడీ ప్రభుత్వాన్ని కూల్చలేరు**

**దేశంలో ఓట్ చోరీ జరగలేదు..**

**అజిత్ దోవల్ను రాజకీయాల్లోకి లాగటం దుర్మార్గం**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్**

దేశ ప్రజలు 2029 వరకు ప్రధా నిగా మోడీ ఉండాలని తీర్పునిచ్చారని, కానీ ప్రజా తీర్పును బేఖాతరు చేస్తున్న కాంగ్రెస్, ఆ పార్టీ నేతృత్వంలోని ఇండి కూటమి బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో మోడీ ప్రభుత్వాన్నీ కూల్చుతామని దింపుడు కల్లం ఆశలు పెట్టుకుందని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి మండిపడ్డారు.

# పెట్టుబడులకు పెన్నిధి తెలంగాణ రాష్ట్రం

మొదటి పేజీ తరువాయి

ఉన్న అవకా శాలు, జహీరాబాద్లో ప్రతిపాదిత ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు. కార్ల తయారీ పరిశ్రమ స్థాపించడానికి హైదరాబాద్ అనువైన ప్రాంతమని సీఎం రేవంత్ రెడ్డి హ్యుందాయ్ ఇండియా సంస్థకు తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని నేషనల్ ఇన్వెస్ట్మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ జోన్లో రూ.8,528 కోట్ల పెట్టుబడితో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ఇంటిగ్రేటెడ్ గ్లోబల్ ఆర్అండ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. 678 ఎకరాల్లో విడతల వారీగా అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 4,276 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రాజెక్టు పురోగతిని హ్యుందాయ్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. రాబోయే కొద్ది నెలల్లోనే ఆర్ అండ్ డీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి... అవసరమైన అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

### పారిశ్రామికాభివృద్ధికి హైదరాబాద్ అనుకూలం

ఈ నేపథ్యంలో తనను కలిసిన హ్యుందాయ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ మాట్లాడుతూ దేశంలో తెలంగాణ భౌగోళికంగా మధ్యలో ఉందని, హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కలిగిన నగరమని తెలిపారు. దేశంలోని ఆరు ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే హైదరాబాద్ సురక్షితమైన, జీవించడానికి అను కూలమైన కాస్మోపాలిటన్ నగరంగా గుర్తింపు పొందిందని పేర్కొ న్నారు. కార్ల తయారీ పరిశ్రమకు అవసరమైన రవాణా, మౌలిక సదుపాయాలు తెలంగాణలో అందుబాటులో ఉన్నాయని వివరిం చారు. రహదారులు, రైలు మార్గాలు, విమానాశ్రయాలతోపాటు భవిష్యత్తులో ఓడరేవులకు హైస్పీడ్ కనెక్టివిటీ కల్పించే ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ప్రత్యేక మొబిలిటీ క్లస్టర్ల అభివృద్ధితో వాహన తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు. పెరి-అర్బన్ రీజియన్ వంటి ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, తయారీ రంగంలో పెట్టుబడులకు తెలంగాణ అనువైన వేదికగా నిలుస్తుందని సీఎం వివరించారు. ప్రపంచస్థాయి సౌకర్యాలతో భారీ శాటిలైట్ నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ప్ర భుత్వ లక్ష్యాన్ని సీఎం హ్యుందాయ్ ప్రతినిధి బృందానికి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న ఆవకాశాలను తెలియజేస్తూ, రాబోయే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరు కావాలని సంస్థ యాజమాన్యాన్ని ఆహ్వానించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్ను అంతర్జాతీయ సాంకేతిక, అధునా తన ఇంజినీరింగ్ కేంద్రంగా మరింత బలోపేతం చేయాలన్న హ్యుందాయ్ లక్ష్యం తెలంగాణ రైజింగ్-2047 విజన్కు అనుగుణంగా ఉందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యాన్ చో తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ప్రస్థానంలో తమ సంస్థ భాగస్వామిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-ఆఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణారావు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి రూ.100కోట్లు ఇవ్వండి

**యాదాద్రి థర్మల్ ప్లాంటుకు మహానది**

**బొగ్గు క్షేత్రాల బొగ్గును కేటాయించండి**

**కిషన్ రెడ్డికి తుమ్మల 8 వినతి పత్రాలు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కొత్తగూడెంలోని డాక్టర్ మన్మోహన్సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీ అభివృద్ధికి కోల్ ఇండియా సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.100 కోట్లు కేటాయించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్రెడ్డిని కోరారు. దీనిపై కిషన్రెడ్డి సానుకూలంగా స్పందించడంతో పాటు కోల్ ఇండియా ఎండీతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడారు. తుమ్మల శుక్రవారం హైదరాబాద్లో కిషన్రెడ్డిని కలిశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం 8 అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి అవసరమైన బొగ్గును మహానది బొగ్గు క్షేత్రాల నుంచి కేటాయించాలన్నారు. సత్తుపల్లి బ్లాక్-3 బొగ్గు గనిని సింగరేణికి కేటాయించాలని ప్రతిపాదించారు. రామగుండం ఎరువుల కంపెనీలో ఉత్పత్తి నిలిచిపోతుండడంతో సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని వివరించారు. కేంద్ర ఎరువుల శాఖ మంత్రి నడ్డాతో చర్చించి శాశ్వత పరిష్కారం చూపాలని, తెలంగాణ అవసరాలకు అనుగుణంగా యూరియా కేటాయించాలని కోరారు. కొత్తగూడెం జిల్లాలో గ్రీన్ఫీల్డ్ విమానాశ్రయ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. సత్తుపల్లి-కొవ్వూరు, పెనుబల్లి-కొండపల్లి రైల్వే లైన్లకు ప్రాధాన్యమివ్వాలన్నారు. పాండురంగాపురం-మల్కన్గిరి రైల్వేలైన్ పనులను వేగవంతం చేసి, వచ్చే ఏడాది భద్రాచలంలో గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యేలోగా సారపాక వరకు రైల్వే సదుపాయం అందుబాటులోకి తేవాలని కోరారు. సంబంధిత శాఖల మంత్రులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని కిషన్రెడ్డి హామీ ఇచ్చారు.

# మూడు మాసాల్లో ముసాయిదా బిల్లు

**త్వరగా ముసాయిదా సిద్ధం చేయాలి**

**విద్యార్థుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం**

**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు**

**న్యాయ, విద్య, హోంశాఖ, యూజీసీ భాగస్వామ్యంతో కసరత్తు**

**సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం**

**హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రోహిత్ వేముల తెలంగాణ బిల్లు ప్రాథమిక ముసాయిదా ను మూడు నెలల్లోగా సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. విశ్వవిద్యాల యాలు. ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థుల హక్కులను పరిరక్షిస్తూ, కులం, సామాజిక నేపథ్యం ఆధారంగా వివక్షకు తావులేకుండా సమగ్ర చట్టాన్ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముసాయిదాను మూడు నెలల్లోగా సిద్ధం చేసి సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ (సీఎస్సీ)కి సమర్పించాలన్నారు. కమిటీ ఏర్పాటు నుంచి వివిధ భాగస్వామ్య పక్షాలతో సంప్ర దింపుల వరకు ప్రతి దశను నిర్దేశిత కాలపరిమితిలో పూర్తి చేయాలని, ఎలాంటి జాప్యానికి తావివ్వరాదని సూచిం చారు. సచివాలయంలో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన రోహిత్ వేముల తెలంగాణ బిల్లుపై సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీ రెండో సమావేశం జరిగింది. ప్రతిపాదిత బిల్లు రూపకల్పనకు అనుసరిం చాల్సిన విదానం, కమిటీ కూర్పు, న్యాయపరమైన అంశా లు, వివిధ వర్గాలతో సంప్రదింపుల ప్రక్రియపై సమా వేశంలో విస్తృతంగా చర్చించారు. 'రోహిత్ వేముల చట్ట రూపకల్పన ప్రక్రియకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ (ఎస్సీడీడీ) నాయకత్వం వహించాలని సూచిం చారు. అవసరమైన సంబంధిత శాఖలు, సంస్థలకు కమిటీలో ప్రాతినిధ్యం కల్పిం చాలని, న్యాయశాఖను భాగస్వామిగా చేర్చాలని స్పష్టం చేశారు. విద్యాశాఖ, హోం శాఖ, యూజీసీ తదితర సంస్థల భాగస్వామ్యంపై పరిశీలన జరపాలని సూచిం చారు. కమిటీని వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి, ముసాయిదా తయారీకి అవస రమైన కార్యాచరణను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. విద్యార్థులు, అధ్యాపకులు, న్యాయ నిపుణులు, పౌర సమాజ సంస్థలు, విద్యా రంగ నిపుణులు, ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపేందుకు ముందుగా జాబితా రూపొం దించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉన్నత విద్యాసంస్థల్లో వివక్షకు సంబంధించిన అంశాలు, చట్ట అమలులో ఎదురయ్యే సవాళ్లను పరిగణనలోకి తీసుకొని ముసాయిదా సిద్ధం చేయాలన్నారు. అనంతరం న్యాయశాఖను కమిటీలో సభ్య శాఖగా చేర్చాలని, అయితే కమిటీకి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ నాయకత్వం వహించాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అవసరాన్ని బట్టి ఇతర శాఖలు, నిపుణులు, సంబంధిత సంస్థలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. బిల్లుకు అవసరం మేరకు న్యాయపరమైన, సాంకేతిక అంశాల్లో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం సహకారం తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. నిబంధనల రూపకల్పనలో సహకరించేందుకు నల్సార్ విశ్వవిద్యాలయం అంగీకరించినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి ఉప ముఖ్యమంత్రికి వివరించారు. విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించడం, వివక్షను నిరోధించడం, విద్యాసంస్థల్లో న్యాయబద్ధమైన వాతావరణాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలకు ప్రతిపాదిత చట్టంలో ప్రాధాన్యం ఇవ్వాలని సమావేశం అభిప్రాయపడింది. మూడు నెలల్లోగా ప్రాథమిక ముసాయిదాను సీనియర్ సివిల్ సర్వెంట్ల కమిటీకి సమర్పించి, తదుపరి పరిశీలనకు వీలుగా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. నిర్ణీత గడువులో కసరత్తు పూర్తయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, విద్యార్థుల హక్కుల పరిరక్షణకు ఉపయోగపడే సమగ్ర చట్టం రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రెటరి సవ్యసాచి ఘోష్, ష్, సీనియర్ ఐపీఎస్ అధికారి దేవేంద్ర సింగ్ చౌహాన్, ఐఏఎస్ అధికారులు యోగితా రాణా, విజయేంద్ర బోయి, న్యాయవాది దిశా వడేక 5 తదితరులు పాల్గొన్నారు.



# వ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీయొద్దు..

**లేదంటే రాజ్యాంగ పరిధి కింద అధికారం వినియోగిస్తాం**

**సీజేపీ త్రివర్ణ పతాక యాత్రపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు**

**సెంట్రల్ పార్క్ మూసివేతపై అత్యవసర విచారణకు నిరాకరణ**

**న్యూఢిల్లీ:** ఢిల్లీలోని కనాట్ ప్లేస్లో సెంట్రల్ పార్క్ ను మూసివేయాలన్న న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్పై అత్యవ సర విచారణ చేపట్టేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం నిరాకరించింది. కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతిపా దించిన లెహ్రాదో తిరంగా నిరసన ప్రదర్శన నేపథ్యంలో ఈ పిటిషన్ దాఖలైంది. ఈసందర్భంగా అన్ని వర్గాలకూ సద్బుద్ధి కలగాలని ఆశిస్తున్నట్లు ధర్మాసనం వ్యాఖ్యా నించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం.. నిరసన తెలిపే హక్కు, శాంతిభద్రతల పరిరక్షణ, చిన్న వ్యాపారుల జీవనోపాధి మధ్య సమతుల్యత అవసరమని పేర్కొంది. సెంట్రల్ పార్క్ మూసివేత వల్ల చిన్న దుకాణదారులు, వారి కుటు ంబాలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ధర్మాసనం గుర్తుచేసింది. చిన్న వ్యాపారులే రోజువారీ ఆదాయంపై ఆధారపడి కుటుంబాలను పోషిస్తున్నారని. వారి కష్టాలు, సమస్యలు తమకు తెలుసని వ్యాఖ్యానించింది. నిరసన కార్యక్రమాల నిర్వహణలో సంబంధిత వర్గాలన్నీ సంయమనం పాటించాలని, ఇతరుల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా, వ్యవహరించాలని కోర్టు అభిప్రాయపడింది. పార్క్ మూసివేత, ఆంక్షల కారణంగా వ్యాపారులకు నష్టం వాటిల్లితే తగినసమయంలో జోక్యం చేసుకునే అంశాన్ని పరిశీలిస్తామని జస్టిస్ జయమాల్య బాగ్చే తెలిపారు. అవసరమైతే రాజ్యాంగం కల్పించిన అధికారాలను వినియోగించుకునే అవకాశాన్ని కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు.

# ప్రధాని మోడీకి కాంగ్రెస్ చీఫ్ ఖర్గే లేఖ

### బిల్లుల్ని బుల్డోజ్ చేసే ప్రయత్నాలు వద్దని హితవు

**న్యూఢిల్లీ:** నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించనున్న కొత్త విధానాలపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావే "శాలు ముగిసినప్పటికీ వాటిని అధికారికంగా ప్రొరోగ్ చేయడంలో ఆసాధారణ జాప్యం జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విస్తృత ప్రభావం చూపే రాజ్యాంగ సవరణ బిల్లును గతంలో మాదిరిగా పార్లమెంట్పై బలవంతంగా రుద్దేందుకు ప్రయ త్నించవద్దని సూచించారు. ఈ మేరకు శుక్రవారం ప్రధానికి ఖర్గే లేఖ రాశారు. ఆ లేఖను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ లో షేర్ చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకు రావాలని యోచిస్తున్న నేపథ్యంలో ఖర్గే లేఖ ప్రాధాన్యం సంతరించుకుంది.

### అఖిలపక్ష భేటీపై నాలుగోసారి విజ్ఞప్తి

ఆగస్టు 13న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడి 64 రోజులు గడిచినా, లోక్ సభ, రాజ్యసభలను ఇంకా అధికారికంగా ప్రొరోగ్ చేయలేదని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టే ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ఏప్రిల్ 11న తొలిసారి ప్రధానిని కోరినట్లు గుర్తుచేశారు. అయితే, ఆ విజ్ఞప్తిని పట్టించుకోకుండా ఏప్రిల్ 14న అర్ధరాత్రి బిల్లులను బహిర్గతం చేసి, ఏప్రిల్ 16న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను నిర్వహించారని విమర్శించారు. ఏప్రిల్ 17న లోక్సభలో ప్రవేశపెట్టిన నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించలేకపోయిందని తెలిపారు. జులై 10, ఆగస్టు 27 తేదీల్లోనూ ఆల్ పార్టీ మీదకు లేఖలు రాసినట్లు ఖర్గే వెల్లడించారు. ఇప్పుడు నాలుగోసారి అదే విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ప్రతీ ఒక్కరూ జర్నలిస్టుగా మారితే.. సమస్యలను సృష్టించడం ఖాయం

### విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్య

**న్యూఢిల్లీ:** భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో ప్రతి ఒక్కరూ తమను తాము జర్నలిస్టులుగా చెప్పుకుంటున్న ప్రస్తుత డిజిటల్ యుగంలో, గుర్తింపు పొందిన మీడియా ప్రతినిధులను వేరు ఖీజ చేసి వారి హక్కులను పరిరక్షించడం సవాలుగా అలా మారుతోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. జర్నలిస్టుల రక్షణకు జాతీయ స్థాయిలో మార్గదర్శకాలు రూపొందించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపింది. అక్టోబరు 10న సీఈసీ జ్ఞానేశ్ కుమార్కు వ్యతిరేకం గా జరిగిన నిరసనల వార్తా సేకరణ సందర్భంగా మహిళా జర్నలిస్టులతో సహా పలువురు మీడియా ప్రతినిధులను పోలీసులు వేధించారన్న ఆరోపణలపై దాఖలైన పిటిషన్ ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య వాగ్చీలతో కూడిన ధర్మాసనం విచారించింది. గుర్తింపు పొందిన జర్నలిస్టులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, డిజిటల్ వేదికలపై కంటెంట్ రూపొందించే ఇతయు మధ్య స్పష్టమైన తేడాను గుర్తించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం ఈ సందర్భంగా పేర్కొంది. జర్నలిస్టులకు వర్తించే రక్షణలను పరిగణనలోకి తీసుకుంటూనే, వారిని ఇతరుల నుంచి వేరు చేసి గుర్తించేందుకు మార్గదర్శకాలు రూపొందించాలని భావిస్తున్నట్లు తెలిపింది.

### మహిళా జర్నలిస్టుల ఫిర్యాదుపై విచారణ

నిరసనలను కవర్ చేస్తున్న మహిళా జర్నలిస్టులను మగ పోలీసులు తోసివేశారని, దాడి చేశారని కూడా న్యాయవాది ఇం ఇందిరా జైసింగ్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన ధర్మాసనం, ఫిర్యాదును పరిశీలించి విచారణ పూర్తి చేయాలని ఆదేశించింది. మహిళా జర్నలిస్టుల పిర్యాదులపై విచారణకు స్వతంత్ర కమిటీ ఏర్పాటు చేయాలని ఇందిరా జైసింగ్ కోరగా, రిటైర్డ్ న్యాయమూర్తులు లేదా మాజీ ఐపీఎస్ అధికారులతో కూడిన మహిళాసభ్యుల కమిటీ ఏర్పాటు చేసే అవకాశాన్ని ధర్మాసనం ప్రస్తావించింది.

### డిజిటల్ యుగంలో గుర్తింపే సవాల్

విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహరా మాట్లాడుతూ, మైకులు పట్టుకుని నిరసనల్లో వీడియోలు తీస్తూ, సోషల్ మీడియా కోసం రీల్స్ రూపొందించే అనేక మంది తమను ఫ్రీలాన్స్ జర్నలిస్టులుగా పేర్కొంటు న్నారని తెలిపారు. నిజమైన స్వతంత్ర జర్నలిస్టులను, కేవలం వీడియోలు రూపొందించే వారిని గుర్తించడం కష్టంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కిస్తీల సీఎంకి కుస్తీలతోనే సరి

**నెలనెలా కిస్తీ కడితేనే సీఎం పదవి రెన్యూవల్**
**సీఎం కుటుంబ సభ్యుల అక్రమ ఆస్తులపై విచారణ జరపాలి**
**సింగరేణి సోలార్ విద్యుత్ కుంభకోణాన్ని బహిరంగం చేస్తా**
**ఆంధ్రలో జలాలు... తెలంగాణలో ఎండమావులు**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సింగరేణి కుంభకోణాలను ప్రజల ముందు పెట్టడంతో దిమ్మ తిరిగి సీఎం రేవంత్ రెడ్డి యదావిధిగా దూషణలు, ఆరోపణలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు దుయ్యబట్టారు. ఉత్తరం రాస్తే విచారణ జరిపిస్తానని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి తాను సింగరేణి విదేశీ బొగ్గు కుంభకోణంపై బహిరంగ లేఖ రాస్తే ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. సింగరేణిలో రూ. వేలాది కోట్ల భారీ కుంభకోణాలు జరిగినట్లు ఆధా రాలున్నాయని చెప్పారు. త్వరలో సింగరేణి సోలార్ విద్యుత్ కుంభకోణాన్ని బహిర్గతం చేయనున్నట్లు కాంగ్రెస్ పాలకు లను హెచ్చరించారు. సింగరేణి విదేశీ బొగ్గు కోనుగోలు ఒప్పందాలతో పాటు సీఎం రేవంత్రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు పాల్పడిన కుంభకోణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఢిల్లీకి ఈఎంఐ కట్టి సీఎం పదవిని రెన్యూవల్ చేసుకునే రేవంత్ రెడ్డికి రాష్ట్రప్రజల ఆత్మగౌరవం, అభివృద్ధిపై అవగాహన లేదని విమర్శించారు. ఆంధ్రలో జలహారతులు పడుతుంటే తెలంగాణలో ఎద్దడి ఎందుకు ఏర్పడిందని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో జరిగిన వరంగల్ జిల్లా నర్సంపేట నియోజర్గం టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు వేశారు. సింగరేణి నిండా కుంభకోణాలు ఉన్నాయని బహిరంగంగా ఆధారాలతో బహర్గతం చేస్తే సమాదానం చెప్పలేని సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలు మాట లుమాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే సింగరేణి కుంభకోణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీ బామ్మర్థి సింగరేణిలో కొల్ల గొట్టిన రూ.10వేల కోట్ల కుంభకోణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 70 మిలియన్ల మెట్రికి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే సింగరేణిని కాదని కమీషన్లకోసం విదేశీ బొగ్గు దిగుమతికి ప్రాధాన్యత ఇస్తున్నరని విచారం వ్యక్తం చేశారు. ఉద్దేశ పూర్వకంగా సింగరేణిని సంక్షోభంలోకి నెట్టి విద్యుత్ ఉత్పత్తి కోసం విదేశీ బొగ్గు నాటకాలు ఆడుతున్నారన్నారు. సింగరేణిలో టన్ను బొగ్గు రూ.3,800 లభ్యం కాగా విదేశాల నుంచి టన్నుకి రూ.11 నుంచి 12 వేలు చెల్లించి కమీషన్లు దండుకోవాలని రేవంత్ రెడ్డి కుట్ర చేశారని కేటీఆర్ ఆరోపించారు.

### ఈఎంఐ వసూలుకే ఏఐసిసి జనరల్ సెక్రటరీ

రేవంత్ రెడ్డి ఢిల్లీకి నెలనెలా కట్టే ఈఎంఐ డబ్బుల కోసమే గాంధీ భవన్ లో ఏఐసీసీ జనరల్ సెక్రటరీని రాహుల్ గాంధీ నియమించారని దుయ్యబట్టారు. ఈఎంఐ ఢిల్లీకి సక్రమంగా చెల్లిస్తేనే రేవంత్ రెడ్డి పదవి ఉంటుందని ఎద్దేవా చేశారు. సింగరేణి భుజంపై రేవంత్ రెడ్డి తుపాకి పెట్టి కమీషన్లు లెక్క పెట్టుకుంటున్నారని ఆరోపించారు. సింగరేణికి కట్టాల్సిన రూ. 60 వేల కోట్ల బకాయి ఎందుకు చెల్లించడం లేదని కేటీఆర్ నిలదీశారు. విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి జరిగిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో రూ.3.90కి యూనిట్ కొంటే .. రేవంత్ రెడ్డి కమిషన్లకోసం రూ.15తో కొనాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని 30లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తే రేవంత్ రెడ్డి కరెంట్ కొరత సృష్టించి విద్యుత్ సరఫరా చేయకపోవడంతో పంటలు ఎండి పోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. కాళేశ్వరం నీళ్లు ఎత్తి పోయకపోవడంతో వేయి టీఎంసీల నీరు వృధాగా సముద్రంలో కలిసిందని విచారం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా తెంగాణనుంచి దిగువ ఆంధ్రకు కృష్ణా గోదావరి నీటిని విడవడంతోనే ఆంధ్రలో జలహారతులు తెలంగాణలో కరువు ఛాయలు కమ్ముకున్నాయని డేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో నీటిని రేవంత్ రెడ్డి వదిలిపెట్టితే చంద్రబాబు ఒడిసిపట్టి 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుప్పంకు నీళ్ళు తీసుకువెళ్ళారని చెప్పారు. రేవంత్ రెడ్డి ఆ" సమర్థత విదానాలు ఎల్ నినోకంటే భయంకరంగా ఉండటం తోనే రాష్ట్రంలో కరువు సిద్ధమైందని కెటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.



# మా కుమార్తె వివాహానికి రండి

### సీఎం దంపతులను ఆహ్వానించిన సన్ గ్రూప్ చైర్మన్ కళానిధి మారన్ దంపతులు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సన్ గ్రూప్ చైర్మన్ కళానిధి మారన్ దంప తులు సీఎం రేవంత్రెడ్డి దంపతులను కలిశారు. తమ కుమార్తె కావ్య మారన్ వివాహ రిసెప్షన్లకు సీఎంను ఆహ్వానించారు. నవంబరు 21న చెన్నైలో కావ్య మారన్-అనిరుధ్ రవితంధ వివాహ రిసెప్షన్ జరగనుంది. ఈ మేరకు శుక్ర వారం సీఎం దంపతులను కళానిధి మారన్ దంపతులు కలిశారు.

# ఓట్ల తొలగింపు ప్రచారం సరికాదు

### ఫారాలు అందిన ఓటర్ల పేర్లే ముసాయిదా జాబితాలో : సీఈవో సుదర్శన్ రెడ్డి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణలో భారీగా ఓట్లను తొలగిం చారంటూ జరుగుతున్న ప్రచారాన్ని సీఈవో సుదర్శన్రెడ్డి ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా 73.39 లక్షల మంది ఓటర్ల ఫారాలు అందలేదని.. 2.64 కోట్ల మంది ఓటర్ల ఫారాలు స్వీకరించామని తెలిపారు. ఫారాలు అందిన ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితాలో చేర్చినట్లు చెప్పారు. ఈ విషయమై శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పారాలు అందని వారి పేర్లు ముసాయిదా జాబితాలో లేవన్నారు. బీఎల్ వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాలను సేకరించారని సీఈవో తెలిపారు. ఓటర్లకు ఆన్లైన్, ఆఫ్లైనలో ఫారాల సమర్పణకు అవకాశమిచ్చామన్నారు. ఫారాలు అందని వారి కోసం క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రక్రియ చేపట్టామన్నారు. అక్టోబర్ 15, 16 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. కొత్త ఓటర్లు, యువ ఓటర్ల నమోదుకు ప్రత్యేక అవకాశం కల్పించినట్లు చెప్పారు. అర్హులైన ప్రతీ ఓటరుకు జాబితాలో చోటు కల్పిస్తామని స్పష్టం చేశారు. 73.30 లక్షల మందికి అవకాశం ఇవ్వకుండా తొలగించారన్న ప్రచారం అవాస్తవమని స్పష్టం చేశారు. పారాలు సమర్పించని వారి పేర్లను శాశ్వతంగా తొలగించినట్లు భావించరాదని స్పష్టం చేశారు. నిర్ణీత గడువులో పాతాలు ఇవ్వలేకపోయినవారు, అర్హత ఉన్న కొత్త ఓటర్లు ఫారం-6తో పాటు డిక్లరేషన్ పాతం సమర్పించి ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు వివరించారు.

# విపక్షాలతో విద్రోహశక్తుల కుట్ర

**కాంగ్రెస్ వీ దింపుడు కళ్లం ఆశలు**
**ప్రపంచ శక్తులు ఏకమైనా మోడీ ప్రభుత్వాన్ని కూల్చలేరు**
**దేశంలో ఓట్ చోరీ జరగలేదు..**
**అజిత్ దోవల్ను రాజకీయాల్లోకి లాగటం దుర్మార్గం**
**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** దేశ ప్రజలు 2029 వరకు ప్రధా నిగా మోడీ ఉండాలని తీర్పునిచ్చారని, కానీ ప్రజా తీర్పును బేఖాతరు చేస్తున్న కాంగ్రెస్, ఆ పార్టీ నేతృత్వంలోని ఇండి కూటమి బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో మోడీ ప్రభుత్వాన్నీ కూల్చుతామని దింపుడు కల్లం ఆశలు పెట్టుకుందని కేంద్ర మంత్రి కిషన్రెడ్డి మండిపడ్డారు. ప్రపంచమంతా ఆర్థిక సంక్షోభంలో ఉన్న వేళ మోడీ నేతృత్వంలో భారత్ మాత్రం అభివృద్ధి చెందుతోందని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరనీ, ప్రభుత్వాన్ని కూల్చుతామని బెదిరించడం కాదని దమ్ముంటే కూల్చి చూపించాలని సవాల్ విసిరారు. ప్రపంచ శక్తులు ఏకమైనా మోడీ ప్రభుత్వాన్ని ఏమీ చేయలేవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరోపిస్తున్న దేశంలో ఓట్ చోరీ జరగలేదని తేల్చి చెప్పారు. శుక్రవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నేతలు ప్రకాష్ రెడ్డి, చీకోటి ప్రవీణ్ కుమార్, విజయలక్ష్మి, సమతతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ఇచ్చిన ప్రజాస్వామ్య హక్కులను ప్రతిపక్ష పార్టీలు దుర్వినియోగం చేస్తున్నాయని విమర్శించారు. దేశంలో ఆరాచకం సృష్టించేందుకు, కేంద్రాన్ని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నా రని మండిపడ్డారు. లోక్సభలో ప్రతిపక్షనాయకుడు రాహుల్ గాంధీ దిగజారి మాట్లాడుతున్నారని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం, ఈవీఎంలపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను ఆయన తప్పుబట్టారు. కాంగ్రెస్ గెలిస్తే జ్ఞానేశ్ కుమార్, ఈవీఎంలను లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. జ్ఞానేశ్ కుమా రీను వదిలిపెట్టబోమని రాహుల్ గాంధీ అంటున్నారని, ఆయన దాదాగిరి చేస్తున్నారా? అని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కేరళలో వాళ్ళు గెలిస్తే ఈసీ, ఈవీఎంలు బెస్ట్ అని.. బీజేపీ గెలిస్తే మెషీన్ల తప్పని వితండ వాదం సరికాదన్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ బోవల్ పేరును కూడా రాజకీయాల్లోకి లాగుతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్బీఆర్)తో సంబంధం లేకుండానే గతంలో బీజేపీ అనేక రాష్ట్రాల్లో విజయం సాధించిందని గుర్తుచేశారు. అజిత్ దోవల్ పేరు చెబితే పాకిస్థాన్ గుండెల్లో రైళ్లు పరిగెడతాయని వ్యాఖ్యానించారు. దేశ య-ువత హృదయాల్లో అజిత్ దోవల్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులను సైతం బ్లాక్మెయిల్ చేసేలా రాహుల్, కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని కిషన్రెడ్డి ఆరోపించారు. తీర్పులు అనుకూలంగా రాకపోతే న్యాయమూర్తులను తప్పుపడుతున్నారని విమర్శించారు. మహిళా ఉద్యోగి పట్ల రాహుల్గాంధీ, ప్రియాంక గాంధీ అనుచితంగా ప్రవర్తించారని దుయ్యబట్టారు.

### తెలంగాణలో అరెస్టులు... ఢిల్లీలో ఉపన్యాసాలు

తెలంగాణలో ప్రతిపక్ష నేతలను నిత్యం అరెస్టు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి.. ఢిల్లీలో మాత్రం పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తున్నారని కిషన్రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు, ఢిల్లీలో చేస్తున్న ప్రసంగాలకు మధ్య వ్యత్యాసం ఉందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని జలహీనపరిచేందుకు కొందరు విదేశాల నుంచి వచ్చి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఒకరు జర్మనీ నుంచి, మరొకరు అమెరికా నుంచి వచ్చి దేశంలో కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీని చూసి దేశ ప్రజలు నవ్వుకుం టున్నారని కిషన్రెడ్డి ఎద్దేవా చేశారు. సింగరేణిని సంక్షోభంలోకి నెట్టింది ముమ్మాటికీ బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలేనని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల గురించి మాట్లాడే నైతిన హక్కు కాంగ్రెస్కు లేదని దుయ్యబట్టారు. సింగరేణిలో బొగ్గు దొంగతనం జరగలేదని స్పష్టం చేశారు.

# క్షేత్రస్థాయిలో విద్యుత్ అధికారులు

**సీఎం రేవంత్రెడ్డి తీవ్ర హెచ్చరికతో కదలిక**
**యాదాద్రి ప్లాంటులో జెన్కో సీఎండీ హరీశ్, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్మిట్టల్ మకాం**
**కరెంటు ఉత్పత్తి పెంచేందుకు చర్యలు**
**ఈ నెల 30వ తేదీ వరకూ అక్కడే మరో ఐదుగురు ఐఏఎస్లు**
**రాష్ట్రవ్యాప్తంగా రోజూ ఉదయం 7-8 గంటల మధ్య సమీక్షలు, అనంతరం పొలాల వద్దకు అధికారులు,**
**సిబ్బంది ట్రాన్స్ఫార్మర్లు పాడైతే 24 గంటల్లోనే మార్పు**
**తక్కువ నీటితో పండే పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం: జితేష్ పాటిల్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** 'వచ్చే 20 రోజులు పంటలకు అత్యంత కీలకం. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ కొరత కారణంగా రైతులు పంట నష్టపోకూడదు. విద్యుత్ అంతరాయాలకు రోజుకో కారణం చెప్పొద్దు. అంతరాయాలు ఇలాగే కొనసాగితే ఉన్నతాధికారులను కూడా సస్పెండ్ చేస్తా'నంటూ ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్రెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో విద్యుత్శాఖ యంత్రాంగమంతా రంగంలోకి దిగింది. విద్యుత్ సంస్థల అధిపతుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకూ కదిలారు. జెన్కో సీఎండీ ఎస్ హరీశ్ బుధవారం నుంచి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్(వైటీపీఎస)లోనే మకాం వేశారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్మిట్టల్ కూడా రెండురోజులుగా అక్కడే ఉన్నారు. వైటీపీఎసలో ఐదు యూనిట్లున్నాయి. ఒక్కో యూనిట్ సామర్థ్యం 800 మెగావాట్లు. నాలుగు యూనిట్లలో వాణిజ్య ఉత్పత్తి ఇప్పటికే ప్రారంభం కాగా, యూనిట్-5లోనూ వారం రోజుల్లో మొదలుపెట్టాలని అధికారులు భావిస్తున్నారు. వైటీపీఎస్ ప్రస్తుతం నిర్మాణ దశలోనే ఉంది. పలు సాంకేతిక సమస్యలు ఉన్నప్పటికీ ఈ ప్లాంట్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు యూనిట్లలో జరుగుతున్న ఉత్పత్తి (పీఎల్ఎఫ్) కూడా వాటి పూర్తి సామర్థ్యానికి అనుగుణంగా లేదు. జెన్కోకు చెందిన అన్ని ప్లాంట్ల కన్నా యాదాద్రి ప్లాంట్లోనే పీఎల్ఎఫ్ అత్యల్పంగా ఉంది. నిర్మాణ సమస్యలను పరిష్కరించే పీఎల్ఎఫను పెంచే పనిలో యంత్రాంగం పడింది. బీహెచ్ఈఎల్ సిబ్బందితో కలిసి ప్లాంట్లోని సమస్యలను ఒక్కటొక్కటిగా పరిష్కరించడానికి వీలుగా నవీన్మిట్టల్, ఎస్ హరీశ్ చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐదుగురు ఐఏఎస్ అధికారులు ఈ నెల 30వ తేదీ దాకా వైటీపీఎసలోనే ఉంటూ పనులను పర్యవేక్షించనున్నారు.

### పొలాల వద్దకు విద్యుత్ సిబ్బంది

ఎల్నినో నేపథ్యంలో రైతులకు అండగా నిలిచేందుకు విద్యుత్శాఖ అధికారులు, సిబ్బంది ఉదయం 8 నుంచి 11 గంటల వరకు పంట పొలాల వద్ద పర్యటించేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. వరి కోతలు పూర్తయ్యే వరకు ఉదయం 7-8 గంటల వరకు జిల్లాల వారీగా ఉన్నతాధికారులతో సమీక్షలు జరుపుతామని, ఆ తర్వాత 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ అధికారులు, సిబ్బంది పొలాల వద్ద పర్యటిస్తారన్నారు. ఎల్నినో ప్రభావం నుంచి బయటపడేందుకు తక్కువ నీటితో పండించే పంటలపై అవగాహన కల్పిస్తామన్నారు. సంగారెడ్డి, మెదక్, నల్లగొండతోపాటు పలు జిల్లాల్లో వరిసాగు చివరిదశకు చేరుకున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా, తరుచూ క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకుంటునట్లు తెలిపారు. వానలు సరిగా పడకపోవటంతో, రాబోయే రోజుల్లో పశుగ్రాసంపై తీవ్రప్రభావం ఉండే అవకాశం ఉందని, దీనికి తగినట్లుగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఎల్నినో ప్రభావంతో భూగర్భజలాలు అడుగంటిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పొలాలకు నీళ్ల కోసం బోర్లు, పంపుసెట్లను గంటల కొద్ది నిర్విరామంగా నడిపించడంతో పలు ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లపై ఓవర్లోడ్ పడుతోందన్నారు. అయినప్పటికీ పంటలు ఎండిపోకుండా తమవైపు నుంచి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని, ట్రాన్స్ఫార్మర్లు పాడైతే 24 గంటల్లో వాటిని మార్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు జితేష్ పాటిల్ పేర్కొన్నారు.

# రాజ్యాంగ సంస్థలను రాచిరంపాన

**దేశవ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్న రాహుల్ గాంధీ**
**రాజ్యాంగ పరిరక్షణ పేరుతో రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నం**
**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికల్లో గెలవలేక బంగ్లాదేశ్ తరహాలో దేశంలో అశాంతి, హింస సృష్టించి పాలన మార్పు తీసుకురావడానికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతు న్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఆరోపించారు, బంగ్లాదేశ్ పరిణామాల నుంచి ప్రేరణ పొంది భారత్ లోనూ అదే తరహా పాలన మార్పు తీసుకొస్తామంటూ కొందరు చేస్తున్న వ్యాఖ్య లపై కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రశాంత్ భూషణ్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) అధ్యక్షురాలు నేహా బోరా, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేత అభిజీత్ దీప్కే తదితరులు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని విమర్శించారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ఇక్కడ ఎన్నికల ద్వారా ప్రజలు తమ పాలకు లను ఎన్నుకుంటారని రాంచందర్ రావు పేర్కొన్నా రు. ఎన్నికల్లో విజయం సాధించలేకపోతే హింస, విధ్వంసం ద్వారా అధికారాన్ని చేజిక్కించు కోవాలను కోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. దేశంలో అశాంతిని ప్రేరేపించే ప్రయత్నాలను కాంగ్రెస్ సమర్థిస్తుందా? అని నిలదీశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒకవైపు రాజ్యాంగపుస్తకాన్ని చేతబట్టి రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడు తూనే, మరోవైపు రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసే ప్రయత్నాలకు మద్దతిస్తున్నారని రాంచందర్ రావు ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ), న్యాయవ్యవస్థ వంటి కీలక సంస్థల ను నిర్వీర్యం చేయాలనే లక్ష్యంతో కొన్ని శక్తులు పనిచేస్తున్నాయని విమర్శించారు. దేశంలో అల్లర్లు, అరాచకం సృష్టించేందుకు కొన్ని శక్తులు ప్రయత్ని స్తున్నాయని, వాటి వెనుక విదేశీ నిధులున్నాయన్న ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరగాలని పరోక్షంగా సూచించారు. దేశంలో ప్రజాస్వా మ్యబద్ధంగా అధికార మార్పిడి జరగాలే తప్ప, హింసాత్మక పరిణామాల ద్వారా పాలనను మార్చాలనే ఆలోచనలను ప్రోత్సహించకూడదని ఆయన స్పష్టం చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తాచాటండి

### ఎమ్మెల్సీ అభ్యర్థి గడల విజయానికి కృషి చేయాల్ని జనసేన అధినేత పవన్ కల్యాణ్

### జనసేన ప్రచార రథం ప్రారంభం

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పట్టభద్రుల సమస్యలను తెలుసుకుంటూ, యువత ఆకాంక్షలకు అనుగుణంగా 'గ్రాడ్యుయేట్ ఎక్స్ ప్రెస్' ప్రచార రథాన్ని తీర్చిదిద్దాలని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సూచించారు. ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి డా. గడల శ్రీనివాసరావు విజయాన్ని కాంక్షిస్తూ రూపొందించిన ఈ ప్రచార రథాన్ని శుక్రవారం హైదరా బాద్లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా జనసేన పార్టీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావును గెలిపించాలని పట్టభద్రులను కోరారు. తానెప్పుడూ ప్రజల పక్షానే నిలబడ్డానని, తెలంగాణలో జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని మొట్టమొదటి సారిగా చేతులెత్తి అడుగుతున్నానని కోరారు. ఎన్నికల ప్రచారానికే పరిమితం కాకుండా పట్టభద్రులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్య లను నిరంతరం తెలుసుకునే ప్రజాసేవా వేదికగా గ్రాడ్యుయేట్ ఎక్స్ప్రెస్ కొనసాగా లని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కొత్త తరం యువత భవిష్యత్తు కోసం, వారి రాజ కీయ ఆకాంక్షల కోసం డాక్టర్ గడల శ్రీనివాసరావు ప్రచార రథం ద్వారా ప్రజల్లోకి వస్తున్నట్లు చెప్పారు. 120 రోజుల పాటు ప్రచార రథం ద్వారా ప్రజల్లో తిరు గుతారని, మన తెలంగాణ కోసం ప్రతి ఒక్క పట్టభద్రులు ఈ ప్రచార రథం ఆవశ్య కతను గుర్తించాలని కోరారు. వివిధ రంగాల ప్రముఖుల చేరికతెలంగాణలో జనసే న పార్టీని బలోపేతం చేసేందుకు పవన్ కల్యాణ్ సమక్షంలో పలువురు నాయకులు, ప్రముఖులు జనసేనలో చేరారు. హైదరాబాద్లోలో శుక్రవారం జరిగిన కార్యక్రమం లో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం, ప్రజాసేవ పట్ల ఆయన నిబద్ధత, ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన అనుస రిస్తున్న విధానాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ఇన్చార్జి నేమూరి శంకర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గడల శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి సాగర్ ఆర్.కె. నాయుడు పాల్గొన్నారు.

# యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలు

### మీ వైఫల్యానికి రైతులు త్యాగాలు చేయాలా?

### యాదాద్రి ప్రైవేటీకరణ ప్రయత్నాలపై వివరణ ఇవ్వాలి

### నమ్మిన వారిని ముంచడమే కేటీఆర్ నైజం : టీఆర్ఎస్ చీఫ్ కవిత

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కరువు రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని ముప్పుపై ముందస్తు హెచ్చరికలు వచ్చినా నివారణ చర్యలు చేపట్టడంలో ముఖ్య తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కరువు పరిస్థితు లను ఎదుర్కోవడంలో ప్రభుత్వం నిర్ల క్ష్యంగా వ్యవహరించిందని ఆరోపిం చా రు. పరి స్థితి చేయిదాటిన తర్వాత రైతుల ను త్యాగాలు చేయాలని కోరడం సరికాద న్నారు. శుక్రవారం హైదరాబాద్లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియా -సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైతులకు పంట నష్టపరిహారంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. యాసంగిలో పంటలు సాగు చేయకపోతే రైతులతో పాటు వ్యవసాయ కూలీలు కూడా ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు వారి కుటుం వాలకు బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. గత ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకుని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. యాదాద్రి పవర్ ప్లాంట్లోని కొన్ని బాగాలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయ ని, పవర్ మ్యాక్స్ కంపెనీతో ప్రభుత్వానికి ఉన్న ఒప్పందాల వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు తమవంతు సహాయం అందిస్తామనికవిత తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులు, వ్యవసాయ కూలీలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని కోరారు. విదేశీ బొగ్గు కొనుగోలు ఒప్పందాలపై విచారణ కోరుతూ ప్రతిమ శ్రీనివాసరావుకు వ్యతిరేకంగా కేటీఆర్ లేఖ రాయడంపై కవిత అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉద్యమ కాలంలో బీఆర్ఎస్ కు అండగా నిలిచిన వ్యక్తిపై విచారణ కోరడం సమ్మినవారిని నట్టేట ముంచడమేనని వ్యాఖ్యానించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక అభ్యర్థి పేరును దసరా రోజున ప్రకటిస్తామని వెల్లడించారు.

# పోలీస్ యూనిఫామ్‌లో డ్యాన్సులొద్దు! : డీజీపీ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** 'పోలీస్ యూనిఫామ్‌లో డ్యాన్స్ వేస్తే కఠిన చర్యలు తప్పవు' అని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ శుక్రవారం మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. పోలీసు యూనిఫామ్‌లోనే డ్యాన్సులు వేయడం.. ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొనడం నిబంధనలకు విరుద్ధమని, ఇకపై అటువంటి చర్యలను ఉపేక్షించబోమని తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవలి కాలంలో పోలీసులు యూనిఫామ్‌లోనే డ్యాన్స్ చేస్తున్న వీడియోలు నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు.. జనాలతో కలిసి చిందులు తొక్కుతున్నారంటూ పలువురు ఆరోపిస్తున్న నేపథ్యంలో పోలీస్‌బాస్ ఇచ్చిన మౌఖిక ఆదేశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. యూనిఫామ్ వేసుకొని పోలీసులు డ్యాన్స్ చేయడంతో వారి క్రమశిక్షణపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే.. డీజీపీ హెచ్చరించినట్టు తెలుస్తున్నది. పోలీసు యూనిఫామ్ బాధ్యత, అధికారం, క్రమశిక్షణకు ప్రతీక అని.. దాని గౌరవాన్ని కాపాడాలని డీజీపీ స్పష్టంచేశారు.

# ఏపీ స్థానిక ఎన్నికల నామినేషన్లలో ఉద్రిక్తత

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఏపీలో స్థానిక సంస్థల నామినేషన్ల సందర్భంగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. నామినేషన్ల మొదటి రోజే వైసీపీ, తెలుగుదేశం శ్రేణుల మధ్య దాడులు చోటుచేసుకున్నాయి. అన్నమయ్య జిల్లా పుంగనూరు నామినేషన్ కేంద్రానికి వైసీపీ అభ్యర్థుల తరపున నామినేషన్లు దాఖలు చేసేందుకు వైసీపీ లోక్‌సభ పక్షనేత, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, నేతలు అక్కడికి వెళ్లారు. మిథున్‌రెడ్డి కాన్వాయ్‌పై టీడీపీ శ్రేణులు రాళ్లు, కర్రలతో దాడిచేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి ఎస్ఎన్‌కాలనీలో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత గడికోట శ్రీకాంత్‌రెడ్డి కార్యాలయంపై టీడీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయి. వైసీపీ కార్యాలయం, అక్కడ ఉన్న వాహనాలకు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో 15 కార్లు ధ్వంసమవ్వగా, నాలుగు వాహనాలు కాలిపోయాయి. గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఆఫీస్ లోపలే ఉన్నారు. పరిస్థితిని అదుపుచేసేందుకు పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. తిరుపతిలో మేయర్ ఎన్నికల నామినేషన్ల కేంద్రాల వద్ద ఘర్షణ చోటుచేసుకున్నది. కొర్లగుంట, బైరాగిపట్టెడ ప్రాంతాల్లో వైసీపీ నేతలు ఆందోళనలు చేపట్టారు. శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మున్సిపల్ వద్ద స్వల్ప ఘర్షణ వాతావరణం కనిపించింది. ఈ క్రమంలో పరిస్థితి తీవ్రతను గుర్తించిన రాష్ట్ర ఐజీ జిల్లాల ఎస్పీలతో అత్యవసర సమీక్ష నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఘర్షణలపై రాష్ట్ర ఎన్నికల సంఘం నివేదికలు కోరింది.

### ఘటనలపై మిథున్‌రెడ్డికి జగన్ ఫోన్

దాడి ఘటనకు సంబంధించి వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఫోన్ చేసి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్న ఉద్దేశం సీఎం చంద్రబాబుకు లేదని జగన్ ఆరోపించారు. రెండున్నరేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని, అందుకే అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎంపీ కే భద్రత లేదంటే పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. దాడులు జరుగుతున్నా పోలీసులు మౌనంగా ఉంటున్నారని పేర్కొన్నారు.

# ప్రత్యేక సమావేశాల్లో విశ్వ ప్రయత్నాలు

### ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు?

### నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై కేంద్రం కసరత్తు

### డీఎంకే సహా విపక్షాల మద్దతు కోసం ప్రయత్నాలు

### అనుకూలంగా మారుతున్న ప్రతిపక్షాలు

### విపక్షాల్లోని విభేదాలు బిల్లు ఆమోదానికి మార్గం సుగమం



**న్యూఢిల్లీ :** మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజ ర్వేషన్ల అమలు, లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మరోసారి పార్లమెంట్ ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతు న్నట్లు తెలుస్తోంది. ఈ కీలక అంశాలకు సంబంధించిన బిల్లుల ఆమోదం కోసం అక్టోబర్ లోనే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే అవకాశముందని హస్తిన వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందుకు సంబంధించి ఢిల్లీ రాజకీయాల్లో విస్తృత చర్చ సాగుతోంది. మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేయడం తోపాటు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియకు సంబందించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. 2023లో పార్లమెంట్ ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం లోక్సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంది. అయితే ఈ రిజర్వేషన్ల అమలు జనగణన, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియతో ముడిపడి ఉండటంతో వెంటనే అమల్లోకి రాలేని పరిస్థితులు ఉన్నాయి. మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలన్న లక్ష్యం ఒకవైపు ఉండగా, ఆ లక్ష్యాన్ని సాధించే ప్రక్రియలో నియోజకవర్గాల సంఖ్య, రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య సమతౌ ల్యం వంటి అంశాలు మరోవైపు కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబం ధించిన తదుపరి కసరత్తును వేగవంతం చేయాలన్న ప్రయ త్నంగా తాజా పరిణామాలు వేగంగా మారుతున్నాయి. మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన చట్టం ఇప్పటికే ఉనికిలో ఉండగా, దాని అమలును ముందుకు తీసుకెళ్లేందు కు అవసరమైన రాజ్యాంగ, చట్టపరమైన చర్యలు ఏమిటన్నది కీలకంగా మారనుంది. కేంద్రం ప్రతిపాదించే మార్గంపై ఆధా రపడి ఈ అంశం పార్లమెంట్లో కొత్త రాజకీయ చర్చకు దారి తీసే అవకాశముంది. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్లకు అన్ని పార్టీలు సూత్రప్రాయంగా మద్దతు ప్రకటిస్తున్నప్పటికీ, వాటి అమలును నియోజకవర్గాల పునర్విభజనతో ర్విభజనతో అనుసంధానిం చడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేక " సమావేశాలు నిర్వహిస్తే మహిళా రిజర్వేషన్ల అంశం తోపాటు దేశ రాజకీయ ప్రాతినిధ్య వ్యవస్థలో మార్పు లకు సంబంధిం చిన చర్చ కూడా ప్రాధాన్యం సంతరించు కోనుంది.

### బిల్లులతో ముందుకే..!

ప్రత్యేక సమావేశాల నిర్వహణకు సంబంధించి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 13న ముగిసినప్పటికీ, వాటిని ఇంకా ప్రొరోగ్ చేయకపోవడంతో ప్రాధాన్యం సంతరించు కుంది. అక్టోబర్ 26, 27 తేదీల్లో పార్లమెంట్ ప్రాంగణంలోని రాజ్యాంగ సదన్లో జరగనున్న 12వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరమ్ కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక సమావేశాల తేదీలను నిర్ణయించే అవకాశం ఉందని సమాచారం. సమావేశాలు నిర్వహించాలని కేంద్రం నిర్ణయిస్తే, ఎంపీలకు సుమారు వారం రోజుల ముందుగా నోటీసు ఇచ్చే అవకాశముంటుంది. ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం ద్వారా మహిళా రిజర్వేషన్ల అమలుపై ముందడుగు వేయడంతోపాటు. నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన ప్రతిపాదనలపై రాజకీయ పార్టీల వైఖరిని స్పష్టం చేయించుకోవాలని కేంద్రం భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్వీఆర్), ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్పై విపక్షాల నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమావేశాల ఊహాగానాలు తెరపైకి రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించు కుంది. ఒకవైపు ఎన్నికల వ్యవస్థపై విపక్షాల ఆందోళనలు, మరోవైపు మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలు పార్లమెంట్లో చర్చకు వస్తే కేంద్రం, విపక్షాల మధ్య మరోసారి తీవ్ర వాదోపవాదాలు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణలో సాధించిన పురోగతిని పరిగణనలోకి తీసుకోకుండా కేవలం జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల సంఖ్యను పెంచితే తమ రాజకీయ ప్రాతినిధ్యం, పార్లమెంట్ లో ప్రభావం తగ్గుతాయన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు శిక్షపడకూడదన్న వాదన ఈ చర్చలో ప్రధానంగా మారింది. అందువల్ల నియోజకవర్గాల సంఖ్య పెంపుపై స్పష్టమైన హామీలు, రాష్ట్రాల మధ్య సమతౌల్యానికి భరోసా, మహిళా రిజర్వేషన్ల అమలుకు నిర్దిష్ట కార్యాచరణ వంటి అంశాలు కేంద్రం ముందున్న కీలక సవాళ్లుగా మారనున్నాయి. బిల్లులను తిరిగి ప్రవేశపెట్టడం మాత్రమే కాకుండా, అవసరమైన ప్రత్యేక మెజారిటీని సాధించడం. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను తగ్గించడం, రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టడం ప్రభుత్వానికి అసలు పరీక్ష కానుంది. ఏప్రిల్లో ఎదురైన చేదు అనుభవంతో ఈసారి కేంద్రం మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తుందా? విపక్ష పార్టీల్లోని విభేదాలు బిల్లుల ఆమోదానికి మార్గం సుగమం చేస్తాయా? లేక మహిళా రిజర్వేషన్ల పేరుతో పునర్విభజనను ముందుకు తీసుకెళ్తున్నారన్న విమర్శలు మరింత తీవ్రరూపం దాలుస్తాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రత్యేక సమావేశాలపై అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే బిల్లులపై కేంద్రం అనుసరించనున్న వ్యూహం, వాటి ఆమోదానికి ఉన్న అవకాశాలపై మరింత స్పష్టత రానుంది.

# అణిచివేత చర్యలు అప్రకటిత ఎమర్జెన్సీనే

### ఢిల్లీలోని సెంట్రల్ పార్కు మూసేసినా దూసుకొచ్చిన నిరసనకారులు

### జాతీయ జెండాలతో వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు, ఆప్, వామపక్ష శ్రేణులు..

### దీప్కే, నేహా బోరా సహా 150 మంది అరెస్టు

### త్రివర్ణ పతాకం పాకిస్థాన్‌లో ఎగరేయాలా?: కేజ్రీవాల్

### అణచివేత చర్యలు అప్రకటిత ఎమర్జెన్సీ లాంటివే: మమత



**న్యూఢిల్లీ :** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పిలుపునిచ్చిన తిరంగా ర్యాలీతో ఢిల్లీలోని కన్నాట్‌ప్లేస్ సెంట్రల్ పార్కు శుక్రవారం తీవ్ర ఉద్రిక్తతలకు, నిరసనలకు వేదికైంది. ర్యాలీని భగ్నం చేసేందుకు ఢిల్లీ పోలీసులు కఠిన ఆంక్షలు విధించినా ఆందోళనకారుల ముందు అవి నిలవలేకపోయాయి. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను ముందుగానే నిర్బంధించి, సెంట్రల్ పార్కును మూసివేసినా.. దాదాపు 7 వేల మంది విద్యార్థులు, విపక్షాల కార్యకర్తలు అక్కడికి చేరుకుని త్రివర్ణ పతాకాలతో ప్రదర్శన నిర్వహించారు. గత మంగళవారం జంతర్ మంతర్‌లోకి ప్రవేశించి జాతీయ జెండాతో నిరసన తెలిపిన సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాను పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. దీనికి వ్యతిరేకంగా సీజేపీ కన్నాట్‌ప్లేస్ సెంట్రల్ పార్కులో శు క్రవారం సాయంత్రం 'లెహ్రా దో తిరంగా' పేరిట ర్యాలీకి పిలుపునిచ్చింది. దీంతో శుక్రవారం ఉదయం నుంచే ఆ ప్రాంతాన్ని పోలీసులు పెద్దఎత్తున మోహరించారు. సెంట్రల్ పార్కు నిరసనలకు అనుమతించిన వేదిక కాదని, ట్రాఫిక్, శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని పేర్కొంటూ అభిజీత్ దీప్కేకు రెండు వేర్వేరు నోటీసులు జారీ చేశారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163కింద నిషేధాజ్ఞలు విధించారు. సాయంత్రం దీప్కే కన్నాట్‌ప్లేస్‌కు బయలుదేరగానే అదుపులోకి తీసుకున్నారు. అటు మండిహౌస్ నుంచి మార్చ్ ప్రారంభించిన ఐసా అధ్యక్షురాలు నేహా బోరాను కూడా అరెస్టు చేసి గుర్తుతెలియని ప్రాంతానికి తరలించారు. నాయకులను నిర్బంధించి సెంట్రల్ పార్కు గేట్లకు తాళాలు వేసినప్పటికీ, నిరసనను పోలీసులు అడ్డుకోలేకపోయారు. సెంట్రల్ పార్కు చుట్టూ ఉన్న ఇన్నర్ సర్కిల్ రోడ్డు పైకి సామాన్యులతో పాటు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ, డీవైఎఫ్ఐ తదితర వామపక్ష విద్యార్థి సంఘాలు, ఆప్ శ్రేణులు వెల్లువెత్తాయి. ఆప్ నేత గోపాల్‌రాయ్ ఆధ్వర్యంలో 200 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ చేపట్టారు. వామపక్ష ఎంపీలు జాన్ బ్రిట్టాస్, వి. శివదాసన్, ఎ.ఎ. రహీం, సంతోష్ కుమార్ సైతం రోడ్లపైకి వచ్చారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, 'సర్'ను రద్దు చేయాలని నినదిస్తూ మార్చ్ కొనసాగించారు. సీజేపీ మీడియా ఇన్‌చార్జి విజయ్ ముల్లంగి, తదితరులు సెంట్రల్ పార్కు వద్దకు చేరుకుని జాతీయ జెండాలను ప్రదర్శించారు. కన్నాట్‌ప్లేస్‌లోని పాలికా బజార్ సమీపంలోనూ నిరసనకారులు భారీగా గుమిగూడారు. ఢిల్లీ పోలీసులతో పాటు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు మార్చ్‌ను అడ్డుకునేందుకు భారీగా రంగంలోకి దిగాయి. జన్‌పథ్, కన్నాట్‌ప్లేస్, మండిహౌస్ పరిసరాల్లో మొత్తం 150 మందికి పైగా నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. కాగా, సీజేపీ తిరంగా మార్చ్‌ను పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించడంపై ఇండియా కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత దేశంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరేయకపోతే పాకిస్థాన్‌లో ఎగరేస్తామా? అని ఆప్ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రశ్నించారు. "స్వతంత్ర భారత్‌లో చేతిలో జాతీయ జెండా పట్టుకున్నందుకు యువతను జైల్లో పెడుతున్నారు.. ఇది అప్రకటిత ఎమర్జెన్సీ కాక మరేంటి? ప్రజాగళాన్ని నియంత్రించలేక మోదీ ప్రభుత్వం భయపడుతోంద"ని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, సీజేపీ శ్రేణులు ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో చేపట్టిన తిరంగా ర్యాలీకి అక్కడి పోలీసులు అనుమతినిచ్చారు.

### సీజేపీ ఆందోళనలకు సల్మాన్ రష్దీ మద్దతు

భారత్‌లో కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిర్వహిస్తున్న ఆందోళనలకు ప్రముఖ రచయిత సల్మాన్ రష్దీ, దర్శకురాలు మీరా నాయర్ మద్దతు ప్రకటించారు. న్యూయార్క్ నగరంలో గురువారం జరిగిన 'ఏషియన్ అమెరికన్ రైటర్స్ వర్క్‌షాపు' విందు కార్యక్రమంలో వారు మాట్లాడారు. "భారత్‌లో ప్రస్తుతం ఏదో పెద్ద పరిణామం జరుగుతోంది.. దేశం అట్టుడుకుతోంది. ఈ పోరాటాలతో చాలా కాలం తర్వాత భారత యువత మనకు అత్యంత ఆశాజనకమైన క్షణాలను అందించింది. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ వేడుక చేసుకోవాల్సిందే" అని సల్మాన్ రష్దీ అన్నారు. దర్శకురాలు మీరా నాయర్ స్పందిస్తూ.. తనను 'కాక్రోచ్‌ల అమ్మ'గా అభివర్ణించుకున్నారు.

## మా లక్ష్యంప్రభుత్వ మార్పు కాదు

### ప్రశాంత్ భూషణ్, నేహా బోరా చేసిన వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు

### జ్ఞానేశ్‌ను తొలగించాలన్నదే మా డిమాండ్: దీప్కే

సీఈసీకి వ్యతిరేకంగా తాము చేపట్టిన ఆందోళనను ప్రభుత్వ మార్పు కోసం జరుగుతున్న పోరాటంగా అభివర్ణించడాన్ని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తప్పుబట్టారు. కేంద్రంలో ప్రభుత్వాన్ని మార్చడం, హింసను ప్రేరేపించడం తమ లక్ష్యం కాదని.. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని చెప్పారు. ప్రభుత్వ మార్పే లక్ష్యమంటూ ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాన్ని కూల్చిన తరహా జెన్ జీ ఉ ద్యమం నుంచి స్ఫూర్తి పొందామని విద్యార్థి సంఘం నాయకురాలు నేహా బోరా చేసిన వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ "ప్రభుత్వాన్ని మార్చాలని మేం అనడం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదో చేయాలని కూడా కోరుకోవడం లేదు. సీఈసీ జ్ఞానేశ్‌ను తొలగించి.. నిష్పక్షపాతంగా వ్యవహరించే కొత్త సీఈసీని నియమించాలని మాత్రమే మేం కోరుతున్నాం" అని చెప్పారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# రైతులకు నీళ్లు, కరెంటు ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం

సీఎం రేవంత్ రెడ్డిపై గాదరి కిషోర్ కుమార్ ఫైర్



**శాలిగౌరారం:** తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులకు కరెంటు, సాగునీరు ఇవ్వలేకపోతే వ్యవసాయం బంద్ చేయాలా అని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గురువారం నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం రామగిరి గ్రామం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో రైతులు విద్యుత్ కోతలు, సాగునీటి కొరతతో అల్లాడుతుంటే, ప్రభుత్వం మాత్రం గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ సీఎం కేసీఆర్ పై బురదజల్లే కార్యక్రమంలో బిజీగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి అసలు కారణం ఏంటని ప్రశ్నించారు. సింగరేణి బొగ్గు గనులు మన రాష్ట్రంలోనే ఉండగా, థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా ఎందుకు నిలిచిపోయిందని నిలదీశారు. సొంత రాష్ట్ర రైతులకు కరెంటు ఇవ్వలేని ప్రభుత్వం, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు బొగ్గును ఎలా సరఫరా చేస్తోందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను వాడుకోవడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. కాళేశ్వరం ద్వారా నీటిని ఎత్తిపోసి చెరువులు, రిజర్వాయర్లు నింపే అవకాశం ఉన్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎల్-నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ నెలల క్రితమే హెచ్చరించినా, ప్రభుత్వం ఎలాంటి ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయలేదని విమర్శించారు. రాజకీయ విమర్శలు పక్కనపెట్టి, వెంటనే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపక్షాల సూచనలు తీసుకోవాలని సూచించారు. రైతాంగాన్ని ఆదుకోవడానికి విద్యుత్, సాగునీటి సమస్యలపై తక్షణమే సమీక్ష నిర్వహించి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు ఐతగోని వెంకన్న గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చాడ హతీష్ రెడ్డి,సీనియర్ నాయకులు కట్టా వెంకటరెడ్డి, మామిడి సర్వయ్య, దుబ్బ వెంకన్న, మాచర్ల అంజయ్య,అక్కినేపల్లి శ్రీరాములు,దాసరి వెంకన్న, మహేశ్వరం వెంకన్న,పాక యాదయ్య,పాక చిన రాములు,సర్పంచులు చాడ చంద్రకళ, నూక జానయ్య,కుంభం రమేష్,నాయకులు నిమ్మల సురేష్, రాపాక రాజు,యామగాని వెంకన్న, బడేసాబ్,నిమ్మల సాయిబాబా,బసవరాజు వర్మ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పీఆర్టీయూ లో కీలక పదవులు దక్కించుకున్న శాలిగౌరారం ఉపాధ్యాయులు





**శాలిగౌరారం :** పీఆర్టీయూ రాష్ట్ర కమిటీలో నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు కీలక పదవులు దక్కాయి.మండలం లోని చిత్తలూరు గ్రామానికి చెందిన చామల నర్సయ్య పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎంపికయ్యారు. ఆయన ప్రస్తుతం మండలం లోని పెర్కకొండారం పీఎస్ హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్నారు.నెల్లిబండ గ్రామానికి చెందిన చింతల నర్సింహా పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికయ్యారు. ఆయన ఎంపీపీఎస్ వల్లాల పాఠశాలలో పీఎస్ హెచ్ఎం గా పనిచేస్తున్నారు. ఇద్దరూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుండటంతో రాష్ట్ర స్థాయి పదవులు వరించాయి. వారి ఎంపిక పట్ల జిల్లా ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్బంగా చామల నర్సయ్య, చింతల నర్సింహా మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం కృషి చేస్తామని తమను గుర్తించి నియమించిన ఎమ్మెల్సీ పింగళి శ్రీనివాసరెడ్డి కి, రాష్ట్ర అధ్యక్షులు సుంకరి బిక్షం గౌడ్ కు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కాలం నారాయణ , మేకల జాన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## మాధవరం కలాన్‌లో ఘనంగా శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయ 4వ వార్షికోత్సవం



**శాలిగౌరారం:** శాలిగౌరారం మండలం మాధవరం కలాన్ గ్రామంలో శ్రీ దుర్గా మల్లేశ్వర ఆలయ 4వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ అధ్యక్షులు ఊట్కూరి సైదులు ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాలిగౌరారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తోటకూరి పరశురాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇందనూరి శ్రీను, ఆలయ పూజారి గదపాటి మచ్చి, మామిడి కృష్ణ, కందుకూరి శ్రీకాంత్, మామిడి వెంకన్న, వార్డు మెంబర్ తోటకూరి వంశీ, దాసరి రాజు, దాసరి మారయ్య తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ముప్పును ఎదుర్కొనేందుకు పక్కా ప్రణాళికలు

ప్రత్యేకాధికారి దాసరి హరిచందన కీలక వ్యాఖ్య,

ఉమ్మడి జిల్లాలో తాగు నీటికి తొలిప్రాధాన్యం

రబీలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

నీరు, విద్యుత్ పొదుపుపై ప్రత్యేక దృష్టి






**ప్రజా దీవెన, నల్లగొండ:** ఎల్‌నినో ప్రభావంతో రానున్న నెలల్లో తా గునీరు, వ్యవసాయం, భూగర్భ జలాలు, విద్యుత్, పశుగ్రాసం వంటి రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి సమర్థవంతంగా ఎదుర్కొనేందు కు అధికారులు సిద్ధం కావాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్ష ణ శాఖల కార్యదర్శి, ఉమ్మడి న ల్గొండ జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధి కారి దాసరి హరిచందన ఆదేశిం చారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా రానున్న నా లుగైదు నెలల అవసరాలను దృ ష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామం, ప్ర తి ఇంటికి నీరందించేలా సూ క్ష్మ స్థాయి ప్రణాళికలు రూపొందిం చాలని స్పష్టం చేశారు.శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ఆవరణ లోని ఉదయాదిత్య భవన్‌లో న ల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు, వివి ధ శాఖల అధికారులతో ఆమె స మీక్ష నిర్వహించారు. ఎల్‌నినో ప్ర భావం, ప్రస్తుత వర్షపాతం, పంట ల పరిస్థితి, సాగు, తాగునీటి ల భ్యత, భూగర్భ జలాలు, విద్యు త్ సరఫరా తదితర అంశాలపై చర్చించారు. డిసెంబర్ చివరి నా టికి ఎల్‌నినో ప్రభావం తీవ్రస్థాయి కి చేరే అవకాశం ఉందని, ఇప్పటి కే పలు ప్రాంతాల్లో వర్షాభావ పరి స్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో ప్రజలు, రైతులు ఇబ్బం దులు ఎదుర్కోకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టాలని సూచిం చారు.

### ప్రతి గ్రామానికి నీటి భద్రత

తాగునీటికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రస్తుతం రిజర్వాయ ర్లలో ఉన్న నీటి నిల్వలను అంచ నా వేసి చివరి గ్రామం, చివరి ఇం టి వరకు నీరందించే విధంగా ప్ర ణాళికలు సిద్ధం చేయాలని కలె క్టర్లకు సూచించారు. గ్రామాలవా రీగా పనిచేస్తున్న బోర్లు, నీటి ట్యాంకులు, నిల్వ సదుపాయా లు, ప్రత్యామ్నాయ నీటి వనరు ల వివరాలను సేకరించాలని ఆదే శించారు. భూగర్భ జలాలు తగ్గి నప్పటికీ ప్రజలకు తాగునీరు అం దేలా ముందస్తు ఏర్పాట్లు చేయా లని తెలిపారు. నీటిని పొదుపు గా వినియోగించుకునేలా గ్రామా లు, పట్టణాల్లో ప్రజలకు అవగా హన కల్పించాలని పేర్కొన్నారు.

### రబీలో వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి పంటలు

రబీ సీజన్‌లో అధిక నీరు అవస రమయ్యే వరి సాగుకు బదులు గా పెసర్లు, ఉలవలు, కందులు, ఇతర ప్రత్యామ్నాయ పంటల సా గుపై రైతులకు అవగాహన క ల్పించాలని హరిచందన సూచిం చారు. తక్కువ నీటితో పంటలు పండించే విధానాలను ప్రోత్స హించాలని, బిందు సేద్యం, తుం పర సేద్యం వంటి సూక్ష్మ సాగు పద్ధతులను విస్తృతంగా అమలు చేసేలా ప్రణాళికలు రూపొందిం చాలని చెప్పారు. రైతులు నీటి తోపాటు విద్యుత్‌ను కూడా పొ దుపుగా వినియోగించేలా చర్య లు చేపట్టాలని ఆదేశించారు.

### పశువులకు తాగునీరు, పశు గ్రా సం సిద్ధం చేయాలి

ఎల్‌నినో ప్రభావంతో పశువులకు తాగునీరు, పశు గ్రాసం కొరత ఏ ర్పడకుండా ప్రతి గ్రామంలో అం దుబాటులో ఉన్న వనరులను ముందుగానే గుర్తించాలని అధి కారులకు సూచించారు. వేసవి తీవ్రత పెరిగేలోపు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని చెప్పారు. విద్యుత్ అధికంగా వినియోగించే ప్రాంతాలను గుర్తించి, విద్యుత్ ఆదా చేసే చర్యలకు ప్రణాళికలు రూపొందించాలని హరిచందన ఆదేశించారు. సోలార్ విద్యుత్, సోలార్ బ్యాటరీలు, సోలార్ మో టార్లు, సూర్యగృహ వంటి పథకా ల వినియోగంపై రైతులు, ప్రజల కు అవగాహన కల్పించాలని సూ చించారు. స్థానిక ప్రజాప్రతిని ధు లు, సర్పంచుల సహకారంతో ఈ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీ సుకెళ్లాలని తెలిపారు.

### వాననీటి సంరక్షణకు పెద్దపీట

భూగర్భ జలాలను పెంపొందిం చేందుకు వి.బి.-జి. రామ్‌జీ పథ కం కింద నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలని సూచిం చారు. ప్రతి గ్రామంలో మ్యాజిక్ సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పి ట్లు, నీటి నిల్వ నిర్మాణాలు ఏ ర్పాటు చేయాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీల్లో వృథాగా వెళ్లే నీటిని తిరిగి వినియోగించుకునే మార్గాలను అన్వేషించాలని చె ప్పారు.



ప్రతి గ్రామానికి సొంత నీ టి భద్రతా వనరులు ఉండేలా చ ర్యలు తీసుకోవాలని స్పష్టం చేశా రు.ఉపాధి హామీ పనులు జరిగే ప్రాం తాల్లో కూలీలకు తాగునీరు, ఓఆ ర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికి త్స సదుపాయాలు, నీడ కల్పిం చాలని ఆదేశించారు. ఎండ తీవ్ర త కారణంగా ప్రజలు అనారోగ్యా నికి గురికాకుండా ముందస్తు జా గ్రత్తలు తీసుకోవాలని సూచించా రు.

### గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రణాళికలు

మండల ప్రత్యేక అధికారులు ప్ర తి వారం సర్పంచులు, పంచాయ తీ కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించి ఎల్‌నినో పరిస్థితుల ను సమీక్షించాలని హరిచందన ఆదేశించారు. గ్రామస్థాయి అవస రాల ఆధారంగా మండల, జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. డి సెంబర్, జనవరిలో పరిస్థితులు మరింత తీవ్రతరం అయ్యే అవ కాశాన్ని దృష్టిలో ఉంచుకుని అ న్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు.

### నల్గొండలో 34 శాతం తక్కువ వర్షపాతం

నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశే ఖర్ మాట్లాడుతూ జిల్లాలో సా ధారణం కంటే 34 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపా రు. ఏడు మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైం ద ని, ఎల్‌నినో ప్రభావం భూగర్భ జ లాలు, తాగునీరు, వ్యవసాయం పై పడుతోందని వివరించారు. రై తులు వరి సాగుకు బదులుగా ఉ ద్యాన పంటలు, పెసర్లు, కందు లు సాగు చేసేలా అవగాహన క ల్పిస్తున్నామని చెప్పారు. వి.బి. - జి. రామ్‌జీ పథకం కింద వాననీ టి సంరక్షణ నిర్మాణాలు చేపడు తున్నామని, రబీలో పెసర్లు, ఉల వలు వంటి పంటలను ప్రోత్స హించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. త క్కువ నీటితో సాగుకు అవసర మైన స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలు మంజూరు చేయాలని ప్రభుత్వా నికి నివేదించినట్లు తెలిపారు. రై తు ఉత్పత్తిదారుల సంస్థలకు నిధులు కేటాయిస్తే ప్రత్యామ్నా య పంటల సాగును మరింత ప్రోత్సహించవచ్చని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురా గ్ జయంతి తమ జిల్లాల్లోని పరిస్థితులు, తాగునీరు, వ్యవ సాయం, భూగర్భ జలాలు, వి ద్యుత్, పశుగ్రాసం, సాగునీటి అంశాలపై వివరించారు. ఈ స మావేశంలో స్థానిక సంస్థల ఇన్ చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కర ణ్ రెడ్డి, సూర్యాపేట అదనపు కలెక్టర్ హరి సింగ్, దేవరకొండ సబ్‌కలెక్టర్ కరోలినా చింగ్థియాన్ మావి, వ్యవసాయ, ఉద్యాన, భూగర్భ జలాలు, విద్యుత్, మి షన్ భగీరథ, ప్రజారోగ్య, నీటి పా రుదల శాఖల అధికారులు పాల్గొ న్నారు.

# కన్నుమూసిన కెమిస్ట్రీ వెంకన్న

వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఆదర్శ ఉపాధ్యాయుడు

వెంకటేశ్వరరావు మృతి తీరని లోటు: జూలూరు: గౌరీశంకర్



**ప్రజా దీవెన,కోదాడ:** పట్టణంలో కెమిస్ట్రీ బోధకుడిగా విశేష గుర్తింపు పొందిన కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు (కెమిస్ట్రీ వెంకన్న) మృతి బాధాకరమని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు

గౌరీశంకర్ అన్నారు. వేలాది మంది విద్యార్థులకు రసాయన శాస్త్రంలో పాఠాలు బోధించడమే కాకుండా, వారి భవిష్యత్తుకు బాటలు వేసిన ఆయన మరణం విద్యారంగానికి, కోదాడ పట్టణానికి తీరని లోటని పేర్కొన్నారు.హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వెంకటేశ్వరరావు పార్థివదేహానికి శుక్రవారం జూలూరు గౌరీశంకర్ సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

.కోదాడలో కెమిస్ట్రీ బోధకుడిగా వెంకటేశ్వరరావు ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని జూలూరు గౌరీశంకర్ గుర్తుచేశారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో రసాయన శాస్త్రాన్ని బోధిస్తూ, ఎంతోమందిని ఉన్నత స్థాయికి చేరుకునేలా తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయన వద్ద విద్యను అభ్యసించిన వేలాది మంది విద్యార్థుల జ్ఞాపకాల్లో కెమిస్ట్రీ వెంకన్నగా చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఆయన ఇంటిపేరు మాదాల అయినప్పటికీ, సమాజంలో ఆ పేరు కంటే 'కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు'గానే ఎక్కువగా ప్రసిద్ధి చెందారని తెలిపారు. వృత్తిపట్ల అంకితభావం, విద్యార్థులతో సాన్నిహిత్యం, బోధనలో ప్రత్యేకత ఆయనకు విశేష గుర్తింపును తెచ్చిపెట్టాయని పేర్కొన్నారు.ఆనాటి కె.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాలలో విద్యార్థి సలహాదారుడిగా కూడా వెంకటేశ్వరరావు సేవలందించారని గౌరీశంకర్ తెలిపారు. ఆర్ట్స్, సైన్స్, కామర్స్ విభాగాలకు చెందిన విద్యార్థులందరికీ ఆయన సుపరిచితుడిగా ఉండేవారని గుర్తుచేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి మార్గదర్శకత్వం అందిస్తూ, కళాశాల వాతావరణంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు.కేవలం తరగతి గదికే పరిమితం కాకుండా విద్యార్థులతో ఆత్మీయ సంబంధాలు కలిగి ఉండటం వల్ల ఆయన అందరికీ చేరువయ్యారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడిగా ఆయన అందించిన సేవలు, విద్యార్థులతో ఏర్పరచుకున్న అనుబంధం చిరస్మరణీయమని తెలిపారు.కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు మృతి పట్ల పలువురు విద్యావేత్తలు, జర్నలిస్టులు, సన్నిహితులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు, కె.ఆర్.ఆర్. డిగ్రీ కళాశాల రిటైర్డ్ కామర్స్ లెక్చరర్ సి.పి.కె. చౌదరి, సీనియర్ జర్నలిస్ట్ గంధం బంగారు, మొగలాయికోట వాసి బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

# యాసంగిలో ఎట్టిపరిస్థితులలో వరి వేయవద్దు

## నల్గొండ జిల్లా ఎల్ నినో ప్రత్యే క అధికారి దాసరి హరిచందన



ప్రజా దీవెన,కనగల్: ఎల్ నినో పరిస్థితిలను దృష్టిలో ఉంచుకొని రైతులు యాసంగిలో ఎట్టి పరిస్థితులలో వరి వేయవద్దని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖల కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎల్ నినో ప్రత్యేక అధికారి దాసరి హరిచందన అన్నారు. వ్యవసాయం, పంటలు తాగునీరు, విద్యుత్ తదితర అంశాల పై ఎల్ ని నో ప్రభావం పైఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్షించే నిమిత్తం శుక్రవారం ఆమె నల్గొండ జిల్లాకు వచ్చారు. సమీక్ష అనంతరం ఆమె కనగల్ మండలం, శేరి లింగోటం వద్ద నీరు లేక ఎండిపోయిన వరి ,పత్తి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శేరి లింగోటం గ్రామానికి చెందిన వరి, పత్తి రైతులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు. ఎల్ నినో ప్రభావం వల్ల వానాకాలం సరైన వర్షాలు రావని, అందువల్ల రైతులు వరి పంట సాగు చేయవద్దని వ్యవసాయ అధికారులు, జిల్లా యంత్రాంగం పదేపదే రైతులకు చెప్పినప్పటికి జిల్లాలోని అనేక ప్రాంతాలలో వరి సాగు చేయడం జరిగిందని అన్నారు. వరి పంట చేతికొచ్చే దశలో భూగర్భ జలాలు లేక వరి పంటలు ఎండిపోతున్నాయని, అలాగే పత్తి పంటలు కూడా ఎండిపోతున్నాయని, దీనివల్ల రైతులకు నష్టం కలుగుతుందని అన్నారు. ఎల్ నినో వల్ల ఎక్కువనీరు అవసరం అయ్యే పంటలు వేస్తే భూగర్భ జలాల అధిక వినియోగంతో పాటు, విద్యుత్ వినియోగం కూడా తిరుగుతుందని, అంతేకాక ఏదో కారణం చేత పంట చేతికి రాకపోతే రైతు తీవ్రంగా నష్టపోవలసి వస్తుందని, ఈ విషయాలన్నీ సొంతంగా అనుభవించిన రైతులు తోటి రైతులకు వారి అనుభవాలను తెలియజేయాలని, మరో రైతు నష్టపోకుండా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యాసంగిలో జిల్లా రైతులు బోర్లు, బావుల కింద ఎట్టి పరిస్థితులలో వరి వేయవద్దని, దీనివల్ల అన్ని రకాల ఇబ్బందులు ఏర్పడతాయని చెప్పారు. ఇదే విషయాలు తోటి రైతులతో పాటు, ఇతర ప్రాంతాల రైతులకు కూడా తెలియజేసి వారు నష్టపోకుండా చూడాలని కోరారు. తక్కువ నీరు అవసరమయ్యే స్వల్పకాలిక పంటలను సాగు చేసుకునేందుకు ప్రభుత్వం విత్తనాలు,ఇతర సహకారం అందిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, సూర్యా పేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,ఉద్యాన శాఖ అధికారి శేఖర్, ఏఈవోలు, ఇత రులు ఉన్నారు.



# తెలంగాణ సాంస్కృతి, సాంప్ర దాయాలకు ప్రతీక బతుకమ్మ

## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: బ తుకమ్మ పండుగ తెలంగాణ ఆ డపడుచుల ఆత్మగౌరవానికి, సం స్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని మహిళా కాంగ్రెస్ జిల్లా అ ధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి గారి క్యాంపు కార్యాల యం (ఇందిరా భవన్) లో ఘ నంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు తీరక్క పూలతో బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మల చు ట్టూ చేరి ఆడి పాడారు.ఈ సం దర్భంగా జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి మాట్లాడుతూ పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ మన తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతుందని పేర్కొన్నారు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, మహిళలందరూ ఐకమత్యంతో పండుగలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. మహిళలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎగ్గడి సుజాత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, సూరెడ్డి సరస్వతి, స్వాతి కరుణాకర్ రెడ్డి, సదా లక్ష్మీ, స్వరూప, రుద్ర, పద్మ, నారాయణమ్మ, వెంకటమ్మ, సరోజ, నిర్మల, పెరిక లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

## కార్మిక శాఖ అధికారులు జో క్యం చేసుకోవాలని కోరుతూ ధర్నా




ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పవర్లూమ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలని 4 రోజులుగా సమ్మె చేస్తున్న స్పందించని యాజమాన్యంపై కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకోవాలనితెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్య దర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. శుక్రవారం తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నల్గొండ కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అసిస్టెంట్ కమిషనర్ అరుణ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 30 తో పవర్లూమ్ కార్మికుల కూలీరేట్ల ఒప్పంద గడువు ముగిసిందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నూతన రేట్లు పెంచాలని గత నాలుగు నెలలుగా అనేకమార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఒప్పందంలో నెలకు కిలో బెల్లం ఇవ్వాలని నిర్ణయించినప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు. కూలి రేట్లు పెంచినప్పటికీ బట్టలు తయారు చేసే రకం మార్చి కూలి గిట్టుబాటు కాకుండా కార్మికుల శ్రమదోపిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రస్తుతం ఇస్తున్న కూలి రేట్లు ఏమాత్రం సరిపోవటం లేదని కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో పెద్ద పండుగ దసరా పండుగ రోజు కార్మికులను సమ్మెలోకి దింపి పస్తులు ఉండే విధంగా యాజమాన్యం వ్యవహరించిందని ఆరోపించారు. తక్షణమే కార్మిక శాఖ అధికారులు జోక్యం చేసుకొని యాజమాన్యంతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కూలీ రేట్లు పెంపు దల చేసి సమ్మె విరమింపజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ గంజి రాజేష్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గంజి నాగరాజు, ఉపాధ్యక్షులు పెండెం బుచ్చి రాములు ,ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం పద్మా నగర్ ఏరియా కార్యదర్శి సూరపల్లి భద్రయ్య , కోశాధికారి ఎలగం అంజనేయులు, ఇండస్ట్రియల్ ఏరియా కార్యదర్శి దేవులపల్లి గిరిబాబు కోశాధికారి నిమ్మనగోటి సైదులు నాయకులు పోశం గిరి రాపోలు ప్రభాకర్, బోగు సతీష్, దొంత యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి

## టీ సీపీఐ రాష్ట్ర అధ్యక్షురాలు కోతి ఇందిరా



శాలిగౌరారం : ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలని టీ సీపీఐ రాష్ట్ర అధ్యక్షురాలు కోతి ఇందిరా-కృపాకర్ డిమాండ్ చేశారు. జిల్లాలో 34% తక్కువ వర్షపాతం నమోదైందని, రానున్న నెలల్లో తాగునీరు, పశుగ్రాసం, విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులు ముందే తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, రైతులకు పరిహారం, రబీకి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన, ప్రతి గ్రామానికి తాగునీరు, ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# గోపిరెడ్డి నగర్ లో కనుల పండుగగా బతుకమ్మ సంబరాలు

## మా ఇంటి ఇలవేల్పు గౌరమ్మ రావమ్మా.. కుసుమ



ప్రజా దీవెన,కోదాడ : ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలు కోదాడ పట్టణం గోపిరెడ్డి నగర్ లో శుక్రవారం ఘనంగా ఏర్పాటు చేశారుగోపిరెడ్డి నగర్ బతుకమ్మ కమిటీ నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు, మహిళా మండ లి అధ్యక్షురాలు నూనె సులోచన పాల్గొని మాట్లాడుతూ. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మను పూజించడం తెలంగాణ ప్రత్యేకతని, బతుకమ్మ ఆటలు, పాటలు మహిళల ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. 'మా ఇంటి ఇలవేల్పు గౌరమ్మ రావమ్మా' అంటూ బతుకమ్మ పాటలతో మహిళలు సంప్రదాయ వేడుకలకు శ్రీకారం చుట్టారు. తంగేడు, గునుగు, బంతి తదితర పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు జరిగే బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటుతూ, ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ సుఖసంతోషాలు, సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ తుమ్మల నాగేంద్రమ్మ , గంధం బాలేంద్ర పాండు, వంగూరు గోపి, కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు ఎర్నేని నిర్మల మేదర లలిత తదితరులు పాల్గొన్నారు

# సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## ఎల్ ని నో ప్రభావం వల్ల తగ్గనున్న భూగర్భ జలాలు

## వాతావరణం అనుకూలంగా వ్యవసాయం చేయాలి వరి పంట సాగు చేయవద్దు

## ఎమ్మెల్యే మందుల సామేల్



ప్రజా దీవెన, తుంగతుర్తి; నల్లగొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ మందుల సామేల్ పిలుపునిచ్చారు. శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుపై పట్టభద్రులకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన వారు ఎవరూ నమోదు ప్రక్రియకు దూరం కాకుండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలని సూచించారు. విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు, మహిళలు, పేదల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించే అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం, గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి అర్హులైన పట్టభద్రులందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో ఎల్ ని నో ప్రభావం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోతాయని రైతులు సమయం పాటించి వాతావరణానికి అనుకూలమైన పంటలు వేయాలని వరి సాగు చేయవద్దని ఎమ్మెల్యే సూచించారు భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల పంటలకు నీరు సరిపోదని అందువల్ల రైతులు ఇప్పటినుంచి ఆలోచించి సాగును చేయాలని అన్నారు పంటలు తీసిన నష్టపోవద్దని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు యాదవ్, నాయకులు మారగాని వెంకటయ్య, తిరుమల ప్రగడ కిషన్ రావు, పోలెపాక రామచంద్రు, దాసరి శ్రీను, కొండ రాజు, పెద్దబోయిన అజయ్, పొన్నాల సృజన్ కుమార్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, యువజన నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

## శేరిగూడెం సర్పంచ్ పి.ప్రభాకర్ యాదవ్



ప్రజా దీవెన, గట్టుప్పల్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సర్పంచ్ పి.ప్రభాకర్ యాదవ్ అన్నారు గురువారం గట్టుప్పల మండల పరిధిలో శేరీ గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు పేద ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హా మీని కూడా నెరవేర్చలేదని ఆ యన విమర్శించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా లేని లోటు ప్రజ లకు ఔపిస్తుందని అన్నారు. వర్గాల ప్రజలందరూ కెసిఆర్ ని మళ్లీ సీఎం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.. జరగనున్న పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అహర్నిశలు కృషి చేశారని ధీమా వ్యక్తం చేశారు.

# ఖాకీ నీడలో కక్ష సాధింపు ఎంతకాలం?

ప్రజల రక్షకులే భక్షకులైతే....! రాజ్యాంగానికి దిక్కెవరు....?
అధికారమిస్తే అణచివేతకు లైసెన్సా? ప్రజాస్వామ్యంలో పోలీసుల బాధ్యత ప్రజలను కాపాడటమా..? పాలకుల మెప్పు పొందటమా...? ప్రజాస్వామ్యంలో చట్టం అందరికీ సమానంగా వర్తించాలి. రాజ్యాంగం ముందు సామాన్యుడైనా, అధికారంలో ఉన్నవాడైనా ఒక్కటే.

కానీ కొందరు పోలీసు అధికారుల వ్యవహారశైలి చూస్తుంటే చట్టం సామాన్యులకే పరిమితమైందా? అధికార పలుకుబడి ఉన్నవారికి ఒక న్యాయం, ప్రశ్నించే గొంతులకు మరో న్యాయమా? అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో పోలీసుల వ్యవహారశైలిపై మరోసారి చర్చకు తెరలేపిన ఘటన వికారాబాద్ జిల్లా ధరూరు మండలం బూరెడ్డిపల్లిలో చోటుచేసుకున్న వీరేశ్ ఉదంతం. ఎస్సై, కానిస్టేబుల్ వేధింపులు, రాజకీయ కారణాలతో తనను కొట్టి పోలీస్ స్టేషన్‌లో గంటల తరబడి ఉంచారని వీరేశ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో వెల్లడించినట్లు వార్తలు వచ్చాయి. తీవ్ర మనస్తాపంతో పురుగుల మందు తాగిన వీరేశ్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. ఈ ఆరోపణలు నిజమని తేలితే అది కేవలం ఒక పోలీసు అధికారి తప్పిదంగా మిగిలిపోదు. ప్రజలను రక్షించాల్సిన వ్యవస్థలో బాధ్యతారాహిత్యం ఎంత ప్రమాదకరంగా మారిందో చెప్పే విషాద ఉదంతంగా నిలుస్తుంది. అందుకే ఈ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరగాలి. బాధితుడి వాంగ్మూలం, అందుబాటులో ఉన్న ఆధారాలు, వైద్య నివేదికలు, పోలీస్ స్టేషన్ రికార్డులను సమగ్రంగా పరిశీలించాలి. ఆరోపణలు ఎదుర్కొంటున్నవారిని విచారణకు ముందే దోషులుగా ప్రకటించకుండా, నిజాలు బయటపెట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి.

### నేరెళ్ల నుంచి మరియమ్మ వరకు.. మారని ప్రశ్నలెన్నో..!

తెలంగాణ సమాజం గతంలో నేరెళ్ల ఘటనను చూసింది. మరియమ్మ ఉదంతం వంటి ఘటనలపై కూడా పోలీసుల ప్రవర్తన, కస్టడీలో భద్రత, బాధ్యత వహించాల్సిన అధికారుల పాత్రపై తీవ్ర చర్చ జరిగింది. ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకుల ముఖాలు మారుతున్నాయి.. కానీ పోలీసు వ్యవస్థపై వినిపించే కొన్ని విమర్శలు మాత్రం ఎందుకు పునరావృతమవుతున్నాయి? ఖాకీ యూనిఫాం ధరించినంత మాత్రాన ఎవరికీ అపరిమిత అధికారాలు లభించవు. అరెస్టు చేయడం, విచారించడం, నేరాన్ని నిరోధించడం వంటి అధికారాలకు రాజ్యాంగం, చట్టం స్పష్టమైన హద్దులు విధించాయి. పోలీస్ స్టేషన్ అనేది నిందితులను భయపెట్టే ప్రదేశం కాదు. అక్కడికి వచ్చిన ప్రతి వ్యక్తి ప్రాణాలకు, గౌరవానికి, హక్కులకు రక్షణ ఉండాలి. పోలీసులపై ఆరోపణలు వచ్చినప్పుడు అదే శాఖలోని అధికారులు విచారణ చేపట్టడం మాత్రమే సరిపోదనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. విచారణ పారదర్శకంగా సాగాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందనే నమ్మకం కల్పించాలి. తప్పు చేసినవారు ఎంతటి పలుకుబడి ఉన్నవారైనా చట్టం ముందు జవాబుదారీగా ఉండాలి.

### ప్రజల సొమ్ముతో జీతాలు.. ప్రజలపైనే ప్రతాపమా?

ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించేది ప్రజల పన్నుల సొమ్ము. ప్రజలు ఓటు వేసి ప్రభుత్వాలను ఎన్నుకునేది తమ హక్కులు కాపాడబడతాయనే నమ్మకంతో. అలాంటప్పుడు అధికార వ్యవస్థలోని కొందరు వ్యక్తులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి సామాన్యులపై ప్రతాపం చూపుతున్నారనే ఆరోపణలు రావడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం. పాలకులకు విధేయత చూపడం పోలీసుల బాధ్యత కాదు. రాజ్యాంగానికి విధేయులుగా ఉండటం, చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయడం, ప్రజల ప్రాణాలను రక్షించడం వారి ప్రధాన కర్తవ్యం. రాజకీయ నాయకుడి ఆదేశమైనా, అధికార పార్టీ నేత ఒత్తిడైనా చట్టానికి అతీతం కాదు. చట్టవిరుద్ధమైన ఆదేశాలను అమలు చేయడం కూడా సమర్థనీయం కాదు. ప్రశ్నించే జర్నలిస్టుల గొంతుకలకూ రక్షణ లేదా? పోలీసుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తే జర్నలిస్టులపై వేధింపులు జరిగాయనే ఆరోపణలు కూడా ప్రజాస్వామ్యానికి ఆందోళన కలిగించే అంశం. అవినీతి, అధికార దుర్వినియోగం, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిజం బాధ్యత. విమర్శను శత్రుత్వంగా భావించి, ప్రశ్నించిన వారిని భయపెట్టే ధోరణి ఎక్కడ కనిపించినా దాన్ని ప్రజాస్వామ్య విలువల దృష్టితో పరిశీలించాల్సిందే. మీడియా కూడా బాధ్యతతో వ్యవహరించాలి. ఆధారాలతో వార్తలు ప్రచురించాలి. ఆరోపణలను నిజాలుగా ప్రకటించకూడదు. అదే సమయంలో, అధికారులపై ప్రశ్నలు వచ్చినప్పుడు వాటిని అణచివేయకుండా, స్వతంత్రంగా విచారించే వాతావరణం ఉండాలి.

### సుప్రీంకోర్టు హెచ్చరికలు.. వ్యవస్థలో మార్పెప్పుడు?

కస్టడీలో హింస, అక్రమ నిర్బంధం, అధికార దుర్వినియోగం వంటి అంశాలపై భారత అత్యున్నత న్యాయస్థానం పలుమార్లు స్పష్టమైన మార్గదర్శకాలు, హెచ్చరికలు ఇచ్చింది. అయినప్పటికీ ఇలాంటి ఆరోపణలు మళ్లీ మళ్లీ తెరపైకి వస్తుంటే వాటి అమలుపై సమీక్ష అవసరం. పోలీసులపై ఆరోపణలు వచ్చిన ప్రతిసారీ తాత్కాలిక సస్పెన్షన్లతో వ్యవహారం ముగిసిపోకూడదు. స్వతంత్ర విచారణ, బాధితులకు న్యాయ సహాయం, సాక్షుల రక్షణ, కస్టడీ పర్యవేక్షణ, బాధ్యత వహించాల్సిన అధికారులపై చట్టబద్ధ చర్యలు ఉండాలి. తప్పు నిరూపితమైతే శిక్ష పడాలి. నిర్దోషులకు న్యాయం జరగాలి. అప్పుడే వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది.

### ముగింపు....

ఖాకీకి గౌరవం రావాలంటే.. జవాబుదారీతనం పెరగాలి! పోలీసులందరినీ ఒకే గాటన కట్టడం సరికాదు. ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించే నిజాయితీగల అధికారులు ఎందరో ఉన్నారు. కానీ కొందరి ప్రవర్తన మొత్తం శాఖ ప్రతిష్ఠను దెబ్బతీస్తే, దాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే....! వీరేశ్ మృతి వెనుక ఉన్న వాస్తవాలు నిష్పక్షపాతంగా వెలుగులోకి రావాలి. ఆయన కుటుంబానికి న్యాయం జరగాలి. బాధ్యులెవరైనా ఆధారాల ప్రకారం చట్టం ముందు నిలబడాలి. ఇదే సమయంలో, ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా పోలీసు వ్యవస్థలో సంస్కరణలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి. ప్రజల రక్షణ కోసం ఉన్న ఖాకీ.. ప్రజల్లో భయాన్ని నింపకూడదు. అధికారానికి అండగా నిలిచే వ్యవస్థగా కాకుండా, రాజ్యాంగానికి కట్టుబడి ప్రజలకు అండగా నిలిచే వ్యవస్థగా పోలీస్ శాఖ ఎదగాలి. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతు బతకాలి.. సామాన్యుడి ప్రాణానికి విలువ ఉండాలి.. చట్టం ముందు అధికారం తలవంచాలి. అదే నిజమైన ప్రజాస్వామ్యం. అదే రాజ్యాంగ స్ఫూర్తి. అదే ప్రజలు కోరుకుంటున్న న్యాయం. చెప్పాల్సింది చాలా ఉంది.... చదవాల్సింది మిగిలే ఉంది...

**- సకినాల సుధాకర్ పటేల్.**
**సీనియర్ జర్నలిస్టు.**

# తెలంగాణలో వాహనదారులకు కీలక మార్పు

## రూ.425.50 కోట్ల తో 37 ఆటోమేటెడ్ ఫిట్‌నెస్ టెస్టింగ్ కేంద్రాలు



**ప్రజా దీవెన, హైదరాబాద్:** వాహనాల ఫిట్‌నెస్ పరీక్షల్లో పారదర్శకత పెంచడం, మానవ జోక్యాన్ని తగ్గించడం, అత్యాధునిక సాంకేతికతతో తనిఖీలు ని ర్వహించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల (AT S) ఏర్పాటుకు రూ. 425.50 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జా రీ చేసింది. ఈ కేంద్రాలు అందు బాటులోకి వస్తే వాహనాల ఫిట్‌నెస్ పరీక్షలు మరింత ఆధునిక విధానంలో నిర్వహించే అవకాశం ఉంటుంది.

### ఒక్కో కేంద్రానికి రూ.11.50 కోట్లు

వాహనాల ఫిట్‌నెస్ పరీక్షల్లో ఆ ధునిక సాంకేతికతకు ప్రాధాన్యత నిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గతంలో ఒ క్కో కేంద్రానికి రూ. 8 కోట్ల చొప్పు న మొత్తం రూ. 296 కోట్లకు అనుమతులు ఇవ్వగా, ప్రస్తుత అవస రాలకు అనుగుణంగా ఒక్కో కేం ద్రం వ్యయాన్ని రూ. 11.50 కోట్ల కు పెంచారు. దీంతో మొత్తం ప్రా జెక్టుకు రూ. 425.50 కోట్ల నిధు లు ఆమోదం పొందాయి.

### రెండు దశల్లో నిర్మాణం

రాష్ట్రంలో మొత్తం 37 ఆటోమే టెడ్ టెస్టింగ్ స్టేషన్లను రెండు దశల్లో ఏర్పాటు చేయనున్నారు. తొలి దశలో 15 కేంద్రాల నిర్మాణానికి రూ. 172.50 కోట్లు కేటా యించారు. ఉమ్మడి జిల్లాల ప్ర ధాన కార్యాలయాల్లో ఒక్కొక్కటి చొప్పున, గ్రేటర్ హైదరాబాద్ మె ట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథా రిటీ (HMDA) పరిధిలో అదనం గా నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఇక రెండో దశ లో మిగిలిన 22 కేంద్రాలను ని ర్మించనున్నారు. ఇందుకోసం రూ. 253 కోట్ల నిధులను ప్రభు త్వం ఆమోదించింది.

### రుణాలతో నిధుల సమీకరణ

ఈ కేంద్రాల నిర్మాణం, నిర్వహణ కోసం రవాణా శాఖ పరిధిలో ప్ర త్యేక ప్రయోజన సంస్థ (స్పెషల్ పర్పస్ వెహికల్--SPV) ఏర్పా టు చేసేందుకు ప్రభుత్వం అను మతిచ్చింది. ప్రాజెక్టుకు అవస రమైన నిధులను హడ్కో (HU DCO), ఇతర ఆర్థిక సంస్థల నుం చి రుణాల రూపంలో సమీకరిం చనున్నారు. వాహనాల ఫిట్‌నెస్ పరీక్షల ద్వా రా లభించే దరఖాస్తు రుసుములు, వినియోగదారు ఛార్జీలను ప్రత్యేక నిధిలో జమ చేయనున్నారు. ఈ నిధుల ద్వారా బ్యాం కు రుణాల అసలు, వడ్డీ చెల్లింపులు చేపట్టేలా ప్రణాళిక రూ పొందించారు.

### పారదర్శకతకు పెద్దపీట

ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ఏ ర్పాటుతో వాహనాల ఫిట్‌నెస్ ప రీక్షలను సాంకేతిక పరిజ్ఞానం ఆ ధారంగా నిర్వహించేందుకు మా ర్గం సుగమం కానుంది. మానవ జోక్యం తగ్గించడం ద్వారా పరీ క్ష ల్లో పారదర్శకతను పెంచడంతో పాటు, వాహనాల రహదారి భద్ర తకు మరింత ప్రాధాన్యత కల్పిం చే అవకాశం ఉంది. అయితే ఈ కేంద్రాల ప్రారంభం, ప్రాంతాలవారీ గా పూర్తి వివరాలు వెల్లడైన త ర్వాతే వాహనదారులకు అందు బాటులోకి వచ్చే సేవలపై స్పష్టత రానుంది.

# పేదల సొంతింటి కల సాకారమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట:** పేద, మధ్యతరగతి ప్రజలకు ఆత్మగౌరవంతో కూడిన నీడను కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో, మోటకొండూరు మండలం రాయకుంటపల్లిలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు పట్టుబట్టలు పెట్టి బీర్ల ఫౌండేషన్ తరపున రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన గృహంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సొంత ఇంటి కల సాకారమై కొత్త ఇంట్లోకి అడుగుపెట్టడం ప్రతి పేద కుటుంబానికి జీవితంలో అత్యంత మధురమైన ఘట్టమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకంలో ఆలేరు నియోజకవర్గం మొదటి ప్లేస్ లో నిలుస్తోందన్న ఆయన.. అధికారులు, ప్రజల సహకారంతోనే ఈ ఘనత సాధ్యమవుతోందని చెప్పారు. విడతల వారీగా ప్రతి పేదోడికి పక్కా ఇల్లు కట్టించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఆలేరు నియోజకవర్గంలో పేదల గృహ నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులు నిరంతరం అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, నాయకులు బందారపు బిక్షపతి తదితరులు ఉన్నారు.

# నేడు రామోజీనాయక్ తండాలో 'న్యాయ సేవల సాధికారత' సభ

**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట:** నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు చేపట్టిన మెగా డ్రైవ్ ముగింపు వేడుకలను పురస్కరించుకుని.. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రామోజీనాయక్ తండాలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వెల్లడించింది. ఇందులో భాగంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో రామోజీనాయక్ తండా గ్రామంలో 'లీగల్ సర్వీసెస్, ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్' జరగనుందని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. చట్టపరమైన హక్కులు, ఉచిత న్యాయ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు దోహదపడనుందని ప్రకటనలో పేర్కొన్నారు.

# యాదగిరిగుట్ట ముద్దుబిడ్డకు న్యాయపీఠం

### జూనియర్ సివిల్ జడ్జిగా పి.బి. శ్రీవల్లి ఎంపిక

**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట::** పట్టుదల, నిరంతర శ్రమ తోడైతే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టకు చెందిన యువతి ప్రతివాది భయంకర(పి.బి) శ్రీవల్లి నిరూపించారు. తెలంగాణ న్యాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి(జేసీజే) పోటీ పరీక్షల్లో ఆమె ఉత్తమ ప్రతిభ కనబరిచి న్యాయమూర్తి పదవికి ఎంపికయ్యారు. గురువారం సాయంత్రం వెలువడిన తుది ఫలితాల్లో ఆమె విజేతగా నిలవడంతో పట్టణంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

### విద్యా ప్రస్థానం.. విశేష ప్రతిభ

శ్రీవల్లి విద్యాభ్యాసం అంతా క్రమశిక్షణ, అంకితభావంతో సాగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రతిష్ఠాత్మక 'యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ లా' లో ఎల్ఎల్‌బీ పూర్తి చేసిన ఆమె.. ఉన్నత న్యాయ విద్య కోసం 'నల్సార్' లా యూనివర్సిటీలో ప్రవేశం పొంది ఎల్ఎల్ఎం పట్టా అందుకున్నారు. జాతీయ స్థాయిలో యూజీసీ-నెట్ అర్హత సాధించి, కొంతకాలం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విద్యార్థులకు న్యాయశాస్త్ర పాఠాలు బోధించారు. సమాజంలో బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలనే సంకల్పంతో జేసీజే పరీక్షను లక్ష్యంగా నిర్దేశించుకుని, తొలి ప్రయత్నంలోనే విజయం సాధించి న్యాయపీఠాన్ని అధిరోహించే అర్హతను దక్కించుకున్నారు.

### కుటుంబ నేపథ్యం.. అభినందనల వెల్లువ

శ్రీవల్లి తల్లిదండ్రులు ప్రతివాది భయంకర రంగాచార్యులు, లక్ష్మి. తండ్రి రంగాచార్యులు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నారు. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తమ కుమార్తె న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనుండటంపై తల్లిదండ్రులు ఉద్వేగంతో ఆనందం వ్యక్తం చేశారు. కుమార్తె పడిన శ్రమకు తగిన ఫలితం దక్కిందని పేర్కొన్నారు. పట్టణ ఖ్యాతిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిన శ్రీవల్లిని బంధుమిత్రులు, న్యాయవాదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించి, ఆమె భవిష్యత్ ప్రస్థానం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.



# యాదగిరిగుట్టలో వైభవంగా 'ఊంజల్ సేవ'

**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీలక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం ఆండాళ్ అమ్మవారికి 'ఊంజల్ సేవ' ను ఆలయ అర్చకులు నేత్రపర్వంగా నిర్వహించారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు, వేద పండితులు ఈ సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణల నడుమ అమ్మవారిని ప్రధానాలయ తిరువీధుల్లో ఊరేగించారు. ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు మంగళహారతులు పడుతూ అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికారు. ఊరేగింపు అనంతరం ప్రధాన ఆలయంలోని అద్దాల మండపంలో బంగారు ఊయలలో అమ్మవారిని అధిష్టింపజేశారు. అర్చక బృందం వేద మంత్రాలు పఠిస్తూ, దివ్య ప్రబంధ పాశురాలను గానం చేస్తూ ఊంజల్ సేవోత్సవాన్ని వైభవంగా జరిపించారు.

# 'సరస్వతీదేవి' అలంకారంలో పర్వతవర్ధిని దేవి



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి క్షేత్రంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన శుక్రవారం పర్వతవర్ధిని అమ్మవారు జ్ఞాన ప్రదాయిని అయిన సరస్వతీదేవి దివ్య అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో అర్చక స్వాములు ప్రాతఃకాల పూజ, పారాయణాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి, శ్రీదేవీ మూలమంత్ర జపాలను భక్తిప్రపత్తులతో గావించారు. మధ్యాహ్నం శ్రీదేవికి చతుష్షష్టి ఉపచార పూజలు, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఆలయంలో నిత్య పూజలు ముగిసిన అనంతరం.. 'లక్షకుంకుమార్చన' సేవను వైభవోపేతంగా నిర్వహించారు. సరస్వతీదేవి రూపంలో కొలువైన జగన్మాతను భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవానీ శంకర్, ఏఈవో సురేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విజయంతో ఆరంభం



## 4 వికెట్లతో భారత్ విజయం
## ఆదుకున్న దీప్తి, నిక్కీప్రసాద్
## జింబాబ్వేతో తొలి టీ20




రాయ్‌పూర్: స్మృతి మంధాన కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌ని విజయంతో ఆరంభించింది. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్‌లోని ఆరంభ మ్యాచ్‌లో గెలుపొంది భారత మహిళల జట్టు బోణీ చేసింది. బౌలర్ల ఆధిపత్యం సాగిన ఈ మ్యాచ్‌లో దీప్తి శర్మ (37 బంతుల్లో 8 ఫోర్లతో 49), అరంగేట్ర నిక్కీ ప్రసాద్ (35 బంతుల్లో 6 ఫోర్లతో 39 నాటౌట్) పట్టుదలగా ఆడారు. జింబాబ్వే బౌలర్ల ధాటికి 19/4 స్కోరుతో టాపార్డర్ కుప్పకూలిన వేళ భారత జట్టును ఈ జోడీ ఆదుకుంది. దీంతో శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 4 వికెట్లతో నెగ్గి 1-0తో ముందంజ వేసింది. ముందుగా జింబాబ్వే 20 ఓవర్లలో 5 వికెట్లకు 114 పరుగులు చేసింది. షర్నే మేయర్స్ (43 నాటౌట్), కెలిస్ ఎన్‌ధ్లోవు (42) మాత్రమే రాణించారు. నందనికి 2 వికెట్లు లభించాయి. ఛేదనలో భారత్ 15.4 ఓవర్లలో 6 వికెట్లకు 116 పరుగులు చేసి గెలిచింది. గ్వాంజురకు మూడువికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా దీప్తి నిలిచింది.

### దీప్తి, నిక్కీ గట్టెక్కించారు:

స్వల్ప లక్ష్యమే అయినా భారత స్టార్ బ్యాటర్లను జింబాబ్వే బౌలర్లు వణికించారు. తొలి 19 బంతుల్లోనే కెప్టెన్ మంధాన (9), అనుష్క (4), హర్మన్ (1), షఫాలీ (4) పెవిలియన్‌కు చేరారు. ఇందులో ముగ్గురిని పేసర్ గ్వాంజుర అవుట్ చేయడం గమనార్హం. అయితే 20 రన్స్‌లోపే 4 వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో పడిన జట్టును వెటరన్ దీప్తి శర్మ, నిక్కీ ఆదుకున్నారు. కాగా, విజయానికి 13 రన్స్ దూరంలో దీప్తి వెనుదిరిగినా, అప్పటికే నిక్కీతో కలిసి ఐదో వికెట్‌కు 82 రన్స్ జోడించింది. అజేయంగా నిలిచిన నిక్కీ ఓ ఫోర్‌తో 26 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించింది.

### దెబ్బతీసిన బౌలర్లు:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే ఇన్నింగ్స్‌లో ఎన్‌ధ్లోవు, మేయర్స్ మినహా మరెవరూ నిలదొక్కుకోలేదు. భారత బౌలర్లు 67 డాట్ బాల్స్ వేయడం విశేషం. తొలి ఓవర్‌లోనే బిజా డకౌట్ అయినా, ఎన్‌ధ్లోవు ధాటిగా ఆడింది. దీంతో తొలి పది ఓవర్లలో 60/1 స్కోరుతో ఫర్వాలేదనిపించింది. ఆ తర్వాత 11వ ఓవర్‌లో ముపచిక్వను శ్రీచరణి అవుట్ చేసింది. అనంతరం కుదురుకున్న ఎన్‌ధ్లోవును అరుంధతి దెబ్బతీసింది. చివరి ఓవర్‌లో నందని రెండు వికెట్లు తీయడంతో ప్రత్యర్థి 120 రన్స్‌లోపే పరిమితమైంది.

### స్కోరుబోర్డు

జింబాబ్వే: ఎన్‌ధ్లోవు (బి) అరుంధతి 42, బిజా (ఎల్బీ) క్రాంతి 0, ముపచిక్వ (సి అండ్ బి) శ్రీచరణి 16, మేయర్స్ (నాటౌట్) 43, గ్వాంజుర (స్టంప్) రిచా (బి) నందని 9, మవుంగ (స్టంప్) రిచా (బి) నందని 0, టిరిపానో (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు: 3; మొత్తం: 20 ఓవర్లలో 114/5. వికెట్ల పతనం: 1-7, 2-60, 3-82, 4-113, 5-113. బౌలింగ్: క్రాంతి 2-0-16-1, నందని 4-0-11-2, షఫాలీ 3-0-20-0, దీప్తి 4-0-22-0, అరుంధతి 3-0-30-1, శ్రీచరణి 4-0-14-1.

భారత్: మంధాన (సి) మకుష (బి) గ్వాంజుర 9, షఫాలీ (సి అండ్ బి) గ్వాంజుర 4, అనుష్క (సి) ఎన్‌ధ్లోవు (బి) గ్వాంజుర 4, హర్మన్ (సి) గ్వాంజుర (బి) మవుంగ 1, నిక్కీ (నాటౌట్) 39, దీప్తి (సి) మేయర్స్ (బి) చారే 49, రిచా (సి) గ్వాంజుర (బి) బిజా 7, అరుంధతి (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు: 1; మొత్తం: 15.4 ఓవర్లలో 116/6. వికెట్ల పతనం: 1-14, 2-18, 3-19, 4-19, 5-101, 6-110; బౌలింగ్: మకుష 1.4-0-19-0, గ్వాంజుర 3-0-18-3, మవుంగ 3-1-19-1, చిపరె 1-0-10-0, చారె 3-0-23-1, బిజా 4-0-27-1.



# గాయత్రి జోడీ ఔట్

ఓడెన్స్: డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. మహిళల డబుల్స్‌లో క్వార్టర్స్ చేరిన గాయత్రి గోపీచంద్-ట్రీసా జాలీ ద్వయం 21-14, 17-21, 11-21తో మలేషియాకు చెందిన రెండో సీడ్ పేర్లి-తినా మురళీధరన్ చేతిలో ఓడింది. తొలి గేమ్‌ను గెలుచుకుని రెండో గేమ్‌లో 6-4 ఆధిక్యంలో ఉన్నప్పటికీ తర్వాత మలేషియా జోడీ పుంజుకుని వరుస గేమ్స్‌ను నెగ్గి సెమీస్‌కు దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో తన్వి శర్మ 15-21, 13-21తో వరల్డ్ నంబర్ వన్ ప్లేయర్ అన్ సె యాంగ్ (కొరియా) చేతిలో ఓడింది.

# స్వర్ణ పోరుకు అమృత

లాస్ వేగాస్ (అమెరికా): అండర్-23 ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత రెజ్లర్ అమృత పూజారి పసిడి పతక పోరుకు అర్హత సాధించగా, కోమల్ కాంస్య పతకం సాధించింది. మహారాష్ట్రకు చెందిన అమృత మహిళల 72 కేజీల విభాగంలో వరుసగా రెండు బౌట్లలో ప్రత్యర్థులను పిన్‌డౌన్ చేసింది. తొలుత క్వార్టర్ ఫైనల్లో కజకిస్థాన్‌కు చెందిన సబీర్జనోవాపై 7-1తో ఆధిక్యం సాధించి చివరకు పిన్‌డౌన్ చేసి విజయం సాధించిన ఆమె సెమీఫైనల్లో 10-8తో ముందంజలో ఉన్నప్పుడు పాయింట్ పిన్‌డౌన్‌తో చైనా రెజ్లర్ వెన్జిన్ క్యూను ఓడించింది. మరోవైపు 59 కేజీల కాంస్య పతక పోరులో కోమల్ 7-2తో కజకిస్థాన్‌కు చెందిన విక్టోరియా ఖుసాయినోవాను చిత్తు చేసింది.

# వీరూ తనయుడి భారీ శతకం



జూనియర్ క్రికెట్‌లో సత్తాచాటుతున్న భారత దిగ్గజం వీరేంద్ర సెహ్వాగ్ తనయుడు ఆర్యవీర్ సెహ్వాగ్.. మరో సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. వినూ మన్కడ్ ట్రోఫీలో భాగంగా ఢిల్లీ అండర్-19 జట్టుకు సారథిగా వ్యవహరిస్తున్న ఈ చిన్నోడు.. శుక్రవారం చండీగఢ్‌తో మ్యాచ్ ఆడుతూ 173 రన్స్ చేశాడు. ఇందులో 19 ఫోర్లు, 8 భారీ సిక్సర్లు ఉండటం విశేషం. అయితే ఆర్యవీర్ వీరోచిత పోరాటం చేసినా ఆ జట్టు నిర్దేశించిన 290 పరుగుల ఛేదనను చండీగఢ్ 41.3 ఓవర్లలో ఐదు వికెట్లే కోల్పోయి దంచేసింది.

# బ్యాటర్లదే భారం

బెంగళూరు: వన్డే సిరీస్ కోల్పోయిన వెస్టిండీస్..టీ20లలో అనూహ్యంగా పుంజుకొంది. పొట్టి ఫార్మాట్‌లో తనదైన శైలితో రెండు మ్యాచ్‌లు నెగ్గింది. దాంతో సిరీస్ 2-2తో సమమైంది. ఈ నేపథ్యంలో నిర్ణాయక ఐదో టీ20 శనివారం ఇక్కడ జరగనుంది. సిరీస్ సొంతం చేసుకోవాలంటే ఆఖరి పోరులో టీమిండియా బ్యాటర్లు స్థాయికి మించిన ప్రదర్శన కనబరచాల్సిందే. ముఖ్యంగా శాంసన్, అభిషేక్ ఓపెనింగ్ జోడీ సమష్టిగా చెలరేగాల్సి ఉంటుంది. వీరిద్దరూ వ్యక్తిగతంగా అద్భుతంగా రాణిస్తున్నారు కానీ ఓపెనర్లుగా ఆ స్థాయి ప్రదర్శన చేయలేకపోతున్నారు. నాలుగు మ్యాచ్‌లలో వారిద్దరి ఓపెనింగ్ భాగస్వామ్యం 29, 42, 7, 60 కావడం గమనార్హం. ఓపెనింగ్ జోడీ విఫలమవుతుండగా..అండగా నిలవాల్సిన ఇషాన్, కెప్టెన్ అయ్యర్, నమన్ ధిర్‌తో కూడిన మిడిలార్డర్ కూడా చేతులెత్తేస్తోంది. మొదటి టీ20లో అయ్యర్ 102 పరుగులు చేసినా.. తర్వాతి మ్యాచ్‌ల్లో తేలిపోయాడు. నాలుగో టీ20లో 248 పరుగుల ఛేదనలో టీమిండియా బ్యాటర్లు ఒత్తిడికి లోనవడం జట్టుపై ప్రభావం చూపింది. సుదీర్ఘకాలం తర్వాత.. న్యూజిలాండ్‌తో సిరీస్ ద్వారా పేసర్ భువనేశ్వర్ జాతీయ జట్టులోకి వచ్చాడు. అయితే అర్ష్‌దీప్ గాయపడడంతో వెస్టిండీస్‌తో ఆఖరి టీ20కి భువనేశ్వర్‌ను జట్టులో చేర్చారు. కివీస్ పర్యటనకు ముందు భువీకి అంతర్జాతీయ మ్యాచ్ ప్రాక్టీస్‌లో భాగంగా శనివారంనాటి పోరుకు అతడికి తుది జట్టులో చోటిస్తారేమో చూడాలి. పైగా..ఆర్సీబీ జట్టు బౌలర్‌గా చిన్నస్వామి స్టేడియం పిచ్‌పై భువనేశ్వర్ సత్తా చాటే అవకాశముంది. అలాగే దూకుడు మీదున్న వెస్టిండీస్ బ్యాటర్లకు కళ్లెం వేసేందుకు కుల్దీప్ యాదవ్‌ను ఆడించే చాన్సు లేకపోలేదు. మరోవైపు సిరీస్ సమం చేసిన ఉత్సాహంలో ఉన్న వెస్టిండీస్ ఈ మ్యాచ్‌లోనూ నెగ్గాలని పట్టుదలగా ఉంది.




### భారీ వర్ష సూచన

బెంగళూరులో శనివారంనాటి వాతావరణం క్రికెట్ అభిమానులను నిరాశ పరిచేలా ఉంది. బలమైన ఈదురు గాలులతో కూడి భారీ వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. శుక్రవారం కూడా స్టేడియం పరిసరాల్లో చిన్నపాటి వర్షం కురిసింది.

### పిచ్/వాతావరణం

న్యూజిలాండ్‌తో 2024లో టెస్టు మ్యాచ్ తర్వాత ఈ వేదికపై మరో అంతర్జాతీయ పోటీ జరగలేదు. సాధారణంగా ఇక్కడి వికెట్ బ్యాటింగ్‌కు స్వర్గధామం. ఐపీఎల్ మ్యాచ్‌ల్లో పరుగులు వెల్లువెత్తాయి. పిచ్ తయారీలో మార్పులు జరిగితే తప్ప బ్యాటర్లకు పండగే.

### జట్లు (అంచనా)

భారత్: శ్రేయాస్ (కెప్టెన్), అభిషేక్, శాంసన్, ఇషాన్, తిలక్, నమన్, నితీశ్, అక్షర్, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్/భువనేశ్వర్.

వెస్టిండీస్: హోప్ (కెప్టెన్), జువెల్ ఆండ్రూ, హెట్‌మయెర్, పొవెల్, రూథర్‌ఫోర్డ్, షెఫర్డ్, చేజ్, స్ప్రింగర్, కీమో పాల్, షమార్ జొసెఫ్, గుడకేష్ మోటీ.

# న్యూజిలాండ్ టూర్.. భారత జట్ల ప్రకటన

## టెస్టు జట్టులోకి ఆకాశ్, అన్షుల్
## మళ్లీ వన్డే టీమ్‌లో తిలక్.. కివీస్‌తో టెస్టు సిరీస్‌కే బుమ్రా ఎంపిక



న్యూఢిల్లీ: భారత పేసర్లు ఆకాశ్ దీప్, అన్షుల్ కాంబోజ్ టెస్టు జట్టులోకి తిరిగొచ్చారు. న్యూజిలాండ్ పర్యటనలో జరిగే రెండు టెస్టుల సిరీస్ కోసం శుక్రవారం ప్రకటించిన జట్టుకు ఈ ఇద్దరూ ఎంపికయ్యారు. గతేడాది ఇంగ్లండ్ పర్యటనలో ఆకట్టుకున్న ఆకాశ్ గాయం కారణంగా జట్టుకు దూరం అవ్వగా.. అదే టూర్‌లో అరంగేట్రం చేసి నిరాశపరిచిన కాంబోజ్‌కు మళ్లీ ఇన్నాళ్లకు అవకాశం లభించింది. ఇక, ఇదే టూర్‌లో న్యూజిలాండ్‌తో ఐదు వన్డేల సిరీస్‌లో చివరి రెండు వన్డేలకు శ్రేయస్ అయ్యర్‌ను సెలక్టర్లు కెప్టెన్‌గా ఎంపిక చేశారు. టెస్టు సిరీస్‌కు సన్నద్ధం అయ్యేందుకు సారథి గిల్, రాహుల్‌కు చివరి రెండు వన్డేలకు విశ్రాంతినిచ్చారు. దాదాపు ఏడాది తర్వాత తిలక్ వర్మను వన్డేల్లోకి తీసుకున్న సెలక్టర్లు చివరి రెండు వన్డేలకు అతడిని ఎంపిక చేశారు. మరోవైపు వర్క్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను టెస్టు సిరీస్‌కు మాత్రమే ఎంపిక చేశారు.వన్డేల్లో ప్రసిధ్, టెస్టుల్లో పంత్ ఫిట్‌నెస్‌తో ఉంటేనే బరిలోకి దిగుతారు. నవంబర్ 4న వన్డే సిరీస్ మొదలవనుండగా.. అదే నెల 19 నుంచి తొలి టెస్టు జరుగుతుంది.

వన్డే జట్టు: గిల్, రాహుల్, ప్రసిద్ధ్ కృష్ణ (3 వన్డేలకు మాత్రమే); రోహిత్, కోహ్లీ, అయ్యర్, నితీశ్ రెడ్డి, అక్షర్, నమన్, అన్షుల్, గుర్నూర్, రుతురాజ్, అర్ష్‌దీప్, ఇషాన్, సిరాజ్, కుల్‌దీప్; చివరి రెండు వన్డేలకు: తిలక్, ఆకిబ్ నబీ, కుమార్ కుశాగ్ర, యశ్ ఠాకూర్

టెస్ట్ జట్టు: గిల్ (కెప్టెన్), జైస్వాల్, రాహుల్, పడిక్కల్, పంత్ (కీపర్), జురెల్, జడేజా, అన్షుల్, బుమ్రా, ప్రసిద్ధ్, ఆకాశ్‌దీప్, సుదర్శన్, నితీశ్ రెడ్డి, సుందర్, కుల్‌దీప్, సిరాజ్.

# నేను తాగలేదు.. యాక్సిడెంట్ వెనుక అసలు నిజం బయటపెట్టిన మెగా హీరో!



మెగా సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ ఇటీవల తన పుట్టినరోజు వేడుకలను అభిమానుల మధ్య అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ వేదికపై ఆయన తన బైక్ యాక్సిడెంట్ గురించి చాలా రోజుల తర్వాత స్పందిస్తూ సంచలన నిజాలు బయటపెట్టారు. తాను మద్యం తాగి ప్రమాదానికి గురయ్యానని వచ్చిన తప్పుడు ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఆనాటి ఘటనకు అసలు కారణాలు ఇప్పుడు చూద్దాం.. టాలీవుడ్ నటుడు సాయి ధరమ్ తేజ్ గతంలో ఒక తీవ్రమైన బైక్ ప్రమాదం నుంచి తృటిలో ప్రాణాలతో బయటపడిన విషయం తెలిసిందే. అయితే అప్పట్లో తాను తాగి డ్రైవ్ చేయడం వల్లే యాక్సిడెంట్ జరిగిందని కొందరు సోషల్ మీడియాలో ప్రచారం చేశారని, ఆ అపోహ తనను చాలా బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక తాను అసలు మద్యం సేవించలేదని అలవాటు కూడా లేదని, రోడ్డుపై ఉన్న ఇసుకను గమనించకపోవడం వల్లే ఆ ప్రమాదం జరిగిందని తేజ్ స్పష్టం చేశారు. తన ప్రాణాలను కాపాడింది కేవలం హెల్మెట్ మాత్రమేనని సాయి తేజ్ పుట్టినరోజు వేడుకల్లో మ-రోసారి గుర్తుచేశారు. బైక్ నడిపే ప్రతి ఒక్కరూ ఎలాంటి మినహాయింపు లేకుండా నాణ్యమైన హెల్మెట్ ధరించి, సరిగ్గా స్ట్రాప్ లాక్ చేసుకోవాలని కోరారు. అలాగే కేవలం హెల్మెటే కాకుండా రైడింగ్ జాకెట్, ఆర్మ్ గార్డ్స్, నీ గార్డ్స్ వంటి ప్రాపర్ సేఫ్టీ గేర్ వాడాలని, య-ువత ఎట్టి పరిస్థితుల్లోనూ ఓవర్‌స్పీడ్, స్టంట్లు చేయకూడదని హితవు పలికారు. యువతకు బైక్ రైడింగ్ గురించి సాయి తేజ్ కొన్ని విలువైన సలహాలు ఇచ్చారు. ఎవరైనా సరే ఒకేసారి పెద్ద బైకులు కొని రోడ్లపైకి వచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ముందుగా మంచి చదువు పూర్తి చేసుకుని, ప్రయోజకులు అయ్యాక, ఆ తర్వాత బైక్ కొనుక్కోవడానికి కావలసిన బాధ్యతను, అర్హతను సంపాదించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇక తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు.

# ట్రెడిషనల్ లుక్‌లో సారా అలీఖాన్

బాలీవుడ్ యంగ్ అండ్ గ్లామరస్ బ్యూటీ సారా అలీఖాన్ తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో నెటిజన్లను కట్టిపడేస్తోంది. కళ్యాణ్ జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న ఈ భామ, పండగ వాతావరణాన్ని తలపించేలా పసుపు రంగు చీరలో దిగిన పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. సాంప్రదాయ దుస్తుల్లో రాజసం, ఆధునికమైన మెరుపు కలగలిపిన ఆమె రాయల్ లుక్ చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. ఆ విజువల్ విశేషాలు మరియు సారా విశేషాలు ఇప్పుడు చూద్దాం..

సారా అలీఖాన్ ఈ ఫోటోషూట్ కోసం ఎంచుకున్న కలర్ కాంబినేషన్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. పింక్, గోల్డ్ అంచులు కలిగిన పసుపు రంగు పట్టు చీరలో ఆమె దేవకన్యలా మెరిసిపోతోంది. బ్లౌజ్ హ్యాండ్స్‌పై ఉన్న నెమలి డిజైన్లు మరియు గ్రాండ్ వర్క్ బ్లౌజ్ ఆమె లుక్‌ను మరింత రిచ్‌గా మార్చేశాయి. ఇక ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా డిజైన్ చేసిన ఈ అవుట్‌ఫిట్‌తో సారా అందం రెట్టింపైంది.

కేవలం దుస్తులే కాకుండా సారా ధరించిన ఆభరణాలు కూడా ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఆకుపచ్చ రంగు ఎమరాల్డ్ రాళ్ళు పొదిగిన భారీ బంగారు హారం, నడుముకి పెట్టుకున్న వడ్డాణం మరియు సాంప్రదాయ ఆభరణాలు ఆమెకు రాయల్ లుక్‌ను ఇచ్చాయి. ఇక జుట్టులో గులాబీ రంగు పువ్వు పెట్టుకుని, ఆకాశం వైపు చేయి ఎత్తి నవ్వుతూ ఇచ్చిన ఆనందకరమైన పోజులు పండగ శోభను తలపిస్తున్నాయి.





# ఐరన్ లెగ్ ముద్ర.. విద్యాబాలన్ ఇప్పుడు చెరిపేసుకుంటుందా?

విద్యాబాలన్.. సినీ నటిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన ఇమేజ్ అందుకున్న ఈమె హిందీ, బెంగాలీ చిత్రాలలో నటించి మంచి పేరు సొంతం చేసుకుంది. ముఖ్యంగా నటనా రంగ ప్రవేశంలో మ్యూజిక్ వీడియోలలో, సీరియల్స్ లో ఎన్నో వాణిజ్య ప్రకటనలలో నటించి మరింత పాపులారిటీ సొంతం చేసుకున్నారు. అలాంటి విద్యాబాలన్ పదహారేళ్ల వయసులోనే ఏక్తాకపూర్ నిర్మించిన హమ్ పాంచ్ అనే హిందీ సీరియల్ లో నటించింది. అయితే ఈ సీరియల్ లో ఈమెకు మంచి ఆదరణ లభించడంతో.. హీరోయిన్ అవుతాననే తన కోరికను ఇంట్లో చెప్పిందట. కుటుంబ సభ్యులు మాత్రం చదువు పూర్తయ్యాకే ఇండస్ట్రీలోకి వెళ్లాలని సూచించడంతో కుటుంబ సభ్యులకు కోరిక మేరకు ముంబై యూనివర్సిటీ నుండి సోషియాలజీలో మాస్టర్ డిగ్రీ పట్టా అందుకుంది విద్యాబాలన్. అప్పటికీ నటనపై ఆసక్తి తగ్గకపోవడంతో.. మెల్లగా తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం మొదలుపెట్టింది. అలా తొలిసారి మలయాళంలో మోహన్ లాల్ సరసన చక్రం అనే సినిమాకు సంతకం చేసింది. కానీ నిర్మాణంలో సమస్యలు తలెత్తడంతో ఆ సినిమా మధ్యలోనే ఆగిపోయింది. దాంతో మలయాళం ఇండస్ట్రీలో ఈమెకు ఐరన్ లెగ్ అని పేరు పెట్టారు. చేసేదేమీ లేక తమిళం పై తన దృష్టి పెట్టింది. 2002లో రన్ అనే సినిమాలో ఈమెను హీరోయిన్గా ఎంపిక చేసుకున్నారు. ఆ తర్వాత ఈమెను తప్పించి, మీరాజాస్మిన్ తో రీప్లేస్ చేశారు. అలాగే మనసెల్లం అనే సినిమాలో కూడా ఈమెను తీసుకొని , ఆ తర్వాత త్రిష కృష్ణన్ తో రీప్లేస్ చేశారు. ఇన్ని చాన్సులు కోల్పోయినా..ఆమె ప్రయత్నాలు మాత్రం ఆగిపోలేదు. మళ్లీ ఎన్నో తంటాలు పడి 2003లో కలారి విక్రమన్ అనే సినిమా పూర్తి చేసినా.. అది విడుదలకు నోచుకోలేదు. ఇలా కెరియర్ ప్రారంభంలోనే ఎన్నో కష్టాలు పడింది. సౌత్ లో నటించిన సినిమాలు ఏవి కూడా విడుదలకు నోచుకోలేదు. అలాగని సైన్ చేసిన చిత్రాలు ఈమె వరకు రాలేదు. దాంతో చేసేదేమీ లేక సౌత్ ఇండస్ట్రీని వదిలి 2005లో పరిణీత అని చిత్రంతో హిందీ రంగ ప్రవేశం చేసింది. అది పర్వాలేదు అనిపించుకోవడంతో సంజయ్ దత్ సరసన లగే రహో మున్నాభాయ్ అనే సినిమాలో జాహ్నవి పాత్రతో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది.

# మెరూన్ చీరలో కేథరిన్ ట్రెసా

టాలీవుడ్ హాట్ బ్యూటీ కేథరిన్ థ్రెసా అలెగ్జాండర్ సోషల్ మీడియాలో పంచుకున్న సరికొత్త ఫోటోషూట్ పిక్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. యంగ్ హీరో సందీప్ కిషన్ సరసన నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'కరికాల' పూజా కార్యక్రమం సందర్భంగా తీయించుకున్న క్యాండిడ్ పిక్స్‌ను ఆమె అభిమానులతో పంచుకున్నారు. మెరూన్ రంగు చీర, ట్రెడిషనల్ గోల్డ్ ఇయర్ రింగ్స్‌తో ఉన్న కేథరిన్ లుక్ ఎంతో గ్లామరస్‌గా ఉంటూ ఆడియన్స్‌ను కట్టిపడేస్తోంది. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. టాలీవుడ్ లో 'సరైనోడు', 'రుద్రమదేవి', 'బింబిసార', 'వాల్తేరు వీరయ్య' వంటి సూపర్ హిట్ సినిమాల్లో నటించిన కేథరిన్‌కు ఈ మధ్య సరైన అవకాశాలు లభించలేదు. తాజాగా 'మన శంకర వరప్రసాద్ గారు' తర్వాత ఆమె మళ్లీ సందీప్ కిషన్ సరసన 'కరికాల' అనే భారీ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా ఎంపికయ్యారు. ఇక పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ బిగ్ ప్రాజెక్ట్ ద్వారా కేథరిన్ తెలుగులో అదిరిపోయే కంబ్యాక్ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. 'శంభాల' సినిమాతో విజయాన్ని అందుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఈ 'కరికాల' చిత్రాన్ని విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతలు మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇక మొదటి చాప్టర్ 2027 జూలై 2న, రెండో చాప్టర్ 2027 అక్టోబర్ 28న థియేటర్లలోకి రానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA